

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 7 సంచిక : 297 బుధవారం 30- 09 - 2026 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







- నిషేధిత జాబితాలోని భూములు మింగిన ఘనులెవరు.
- ప్రభుత్వాలు ఏవైనా భూ కబ్జాల తీరు మాత్రం మారడం లేదు.
- శాఖల వారీగా లెక్కలేసుకొని భూకబ్జాలకు సహకరిస్తున్న ప్రభుత్వ వ్యవస్థలు.
- పేపర్లపై నిషేధిత జాబితాలు స్పష్టంగా కనిపిస్తున్న కబ్జాలు ఎందుకు ఆగడం లేదు.
- ఓవైపు రాష్ట్రంలో హైడ్రా విజృంభన మరోవైపు కబ్జాల కొనసాగింపు ఎటు తేల్చుకోలేకపోతున్న ప్రజలు.
- ప్రభుత్వ భూములను పనికట్టుకొని మింగేస్తున్న భూకబ్జాదారులు.
- ఒకవైపేమో చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ మరోవైపు దర్జాగా కబ్జాలు.
- ప్రభుత్వ భూములలో దర్జాగా వెలుస్తున్న విలాసవంతమైన భవనాలు.
- సామాన్యుల భూమికి రక్షణ ఉండదు బడాబాబులకు కబ్జాలకు చట్టాలు ఉండవు.
- భూ కబ్జాదారులకు రక్షణగా నిలుస్తున్న అక్రమ నివేదికలు.
- మున్సిపల్ రిజిస్ట్రేషన్ శాఖల తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు.
- ప్రభుత్వ భూముల్లో భూకబ్జాలు ఎంత సునాయాసమైపోతున్నాయో.

# రాష్ట్రంలో.. విలాసవంతమైన విల్లాలు


డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములు తరిగిపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ అన్నారు. భూములను కబ్జాలు చేయాలనే ప్రయత్నంలో భాగంగా ఎక్కువగా ప్రభుత్వ భూములను కబ్జాలు పెట్టి విలాసవంతమైన భవనాలు కడుతూ క్రయవిక్రయాలు చేస్తూ వేల కోట్ల రూపాయల ఆర్జిస్తున్న భూ వ్యాపారులు లేకపోలేదని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఖరీదైన భూములు ఉన్నాయని వాటన్నిటిపై కన్నేసిన భూకబ్జాదారులు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రాంతంలో లెక్కలేనన్ని ప్రభుత్వ భూములను మాయం చేస్తున్నారని రేప్పపాటులో భూ రికార్డులను మార్చేసుకుంటూ, రెప్పపాటులో భూములను రిజిస్ట్రేషన్ చేయించుకుంటూ, రెప్పపాటునలో భూ ములకు సంబంధించిన ఆధారాలను , రెప్ప పాటులో పాసుబుక్కులు తెప్పించుకుంటూ, భూకబ్జాలకు పాల్పడుతుండడమే కాకుండా గ్రామ నక్షలను, భూముల రికార్డులను తార్మారు చేస్తూ కబ్జాలు చేస్తున్న తీరుకు అనుగుణంగా అన్ని రికార్డులను సవరించుకుంటున్నారని మండి పడ్డారు. ధరణి పేరు మీద నిషేధిత జాబితాలలో ఉన్నటువంటి భూములు లక్షల సంఖ్యలో రిజిస్ట్రేషన్ చేయబడినయని అవన్నీ నేటికీ కబ్జాల రూపంలో పతనమైపోయాయని బాధ వ్యక్తం చేశారు. భూభారతి చట్టంలోని నిషేధిత జాబితాలో ఉన్న భూములను గుర్తించి వెలికితీయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు ప్రతి జిల్లాలోని ప్రజలు తీవ్రమైన అనుమానాలను వ్యక్తం చేస్తున్నారన్నారు. మొదటి నుండి భూములు కబ్జాలు పెడుతున్నది కేవలం రాజకీయ నాయకు లేని ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు ప్రధాన పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు అధికారం కోసం మాత్రమే పార్టీలు మారుతూ భూములు కబ్జాలు చేస్తున్న భూకబ్జాదారులు తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్నారని వారందరి వల్ల ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయి ప్రతి చోట కబ్జాల పర్వం పెరిగి పోతుందన్నారు. ఆర్థిక లావాదేవీలపై ఆశ పడుతున్న ప్రభుత్వ శాఖల అధికారులు భూకబ్జాదారులకు వెన్నుదండగా ఉంటూ రాజకీయ సహాయ సహకారాలను పొందుకుంటూ ప్రభుత్వ శాఖలకు తీవ్రమైన అన్యాయం చేస్తూనే భూకబ్జాలను పెంచి పోషించడంలో రాటువేలిపోతున్నారని మండిపడ్డారు. గతంలో రిజిస్ట్రేషన్ జాబితాలు చాలా నిజాయితీగా జరిగేవని రానురా ను వాటి రూపురేఖలు మారిపోయి ఏలాంటి భూములకైన సునాయసమైన మార్గాలలో రిజిస్ట్రేషన్ చేయబడుతూ అక్రమ మార్గాల గుండా కబ్జాలను పెంచి పోషిస్తున్నారని అన్నారు.

**గుబులు పుట్టిస్తున్న భూ గుండాగిరి.**

రాష్ట్రవ్యాప్తంగా భూములను కబ్జాలు పెట్టడానికి భూకబ్జా దారులు యువతను పావులుగా వాడుకుంటూ గుంపులు గుంపులుగా గ్యాంగులుగా ఏర్పాటు చేసుకొని భూ కబ్జాల సామ్రాజ్యాన్ని స్థాపించుకుంటున్నారని మండిపడ్డారు. ఎక్కడ చూసినా క్రమమైన పద్ధతిలో భూకబ్జాల వ్యవహారం విపరీ తంగా పెరిగిపోతుందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటు ప్రభుత్వ వ్యవస్థల ఉన్నత అధికారులు భూకబ్జాల వ్యవహా రాలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని అందువల్లనే రాష్ట్రవ్యాప్తంగా భూకబ్జాలు లెక్కలేనంతగా పెరిగిపోతున్న అన్నారు. ధరణి

**చట్టాన్నైనా, భూభారతి**

చట్టాన్నైనా కేవలం భూకబ్జాల కొరకు మాత్రమే పద్ధతిగా వాడుకుంటున్నారని ప్రభుత్వ కార్యాలయాలకు గుబులు పుట్టించే రీతిలో భూకబ్జాల వ్యవహారం పెరిగిపోవడం రాష్ట్ర ప్రజలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న ఏకైక అక్రమ వ్యాపారం భూకబ్జాలేనంటు గుర్తు చేశారు. సామాన్యులకు ఉండబడిన భూములలో సంవత్సరాల కాలంపాటు సమస్యల పరిష్కారం పట్ల కాలయాపన జరుగుతుండటమే కాకుండా

మిగతా 2లో..









## సీడబ్ల్యూసీ సమావేశానికి ముందు
## కీలక నేతలతో రేవంత్‌రెడ్డి..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్29 జైభీమ్ న్యూస్:**

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశానికి ముందు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక నేతలతో భేటీ అయ్యారు. రాహుల్‌గాంధీ, ఏఐసీసీ ప్రధాన కా ర్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక సీఎం డీకే శివకు మా ర్‌తో అర్థవంతమైన చర్చలు జరిపినట్లు రేవం త్‌రెడ్డి సోష ల్ మీడియాలో తెలిపారు. తెలంగాణ అభి వృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అయితే సీడబ్ల్యూ సీ సమావేశంలో దేశానికి సంబంధి ంచిన పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లు వెల్ల డించారు. ఎన్నికల వ్య వస్థపై కాంగ్రెస్ వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు, ఎన్నికల జాబితాల అంశంతో పాటు దేశ సామాజిక, ఆర్థిక అభి వృద్ధికి అవసరమైన వ్యూ హాలపైనా చర్చించే అవకాశం ఉందని సీఎం రేవంత్ తెలిపారు.

## ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్29 జైభీమ్ న్యూస్:**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అయినా దళి తులపై వివక్ష, దాడులు కొనసాగుతున్నాయని తెలంగాణ డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరం ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో దళిత–ఆదివాసీ ఆత్మగౌరవ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు సీతక్క, వివేక్ వెంకటస్వామి, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి తదితరులు హాజర య్యారు. అలాగే కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, దళిత–ఆదివాసీ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. అంటరానితనానికి వ్యతిరే కంగా మహాత్మా గాంధీ అధ్యక్షతన తీర్మానం జరిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత దేశంలో దళితుల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం వచ్చిందని పేర్కొన్నారు. మనుధర్మ శాస్త్రం పేరుతో వెనుకబడిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని.. వారిపై దళితులపై అట్రాసిటీలు ఆగాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘటనపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. అంచెలంచెలుగా ఎదిగి సీఎల్పీ నేతగా పని చేశారని, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా, ప్రస్తుతం ఏఐసీసీ అధ్యక్షుడిగా ఖర్గే కీలక బాధ్యతలు నిర్వహిస్తు న్నారని అన్నారు. ఖర్గే హాజరైన వేదికను అనంతరం శుద్ధి చేయ డం అత్యంత దారుణమని భట్టి విమర్శించారు. బీజేపీ పాలనలో దళితులను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారనే భావన కలుగుతోందని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభు త్వం రావాల్సిన అవసరం ఉందని, అప్పుడే ప్రతి ఒక్కరికీ రక్షణ, సమానత్వం దక్కుతుందని భట్టి విక్రమార్క అన్నారు. అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బీజేపీ పాలన కొనసాగుతోందని ఆరోపించారు. సమాజానికి వ్యతిరేకంగా మనువాద భావజా లాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. సనాతన ధర్మం పేరుతో అంటరానితనాన్ని పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లో ఖర్గే సమావేశం అనంతరం జరిగిన పరిణా మాలను బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరే కించకపోవడం పలు ప్రశ్న లకు తావిస్తోందన్నారు. తెలంగాణలో గతంలో కాంగ్రెస్ దళిత నేతలు కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు వెళ్లిన సందర్భంలో పసుపు నీళ్లు చల్లిన ఘటనను కూడా.. అద్దంకి ప్రస్తావించారు.



## ‘ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు చేస్తున్నారు’

**- కాంగ్రెస్‌పై ఎంపీ ఈటల ఆగ్రహం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్29 జైభీమ్ న్యూస్:**

‘మేమే ఓట్లని ట్యాంపరింగ్ చేస్తే మాకు 400 ఎంపీ సీట్లు వచ్చేవి.. కానీ 240 సీట్లకు మాత్రమే బీజేపీ పరి మితం అయ్యింది’ అని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మంగ ళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని చూసి జనం ఛీ కొ డుతున్నారని వ్యాఖ్యానించారు. భా రత ప్రజాస్వా మ్యాన్ని నవ్వులపాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ‘సర్’ అనేది కొత్తది కాదని తెలిపారు. ఈవీ ఎంలను తీసు కొచ్చిందే రాజీవ్ గాంధీ అని గుర్తుచేశారు. వీవీ ప్యా ట్‌లను తీసుకువచ్చింది మోదీ ప్రభుత్వమని ఎంపీ ఈట ల రాజేందర్ పేర్కొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా
బుధవారం 30- 09- 2026
www.jaibheemtv.com


## నాతో పెట్టుకోకు..

# కేటీఆర్‌పై కవిత ఫైర్

**హైదరాబాద్, సెప్టెంబర్29 జైభీమ్ న్యూస్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు (టీఆర్ఎస్) కవిత తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తీరుపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ పలు ప్రశ్నలు సంధించారు. తాను బీఆర్ఎస్ పార్టీలోని ఓ వ్యక్తిని విమర్శించినందుకే తనను కొన్ని గంటల్లోనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని అన్నారు. ఇప్పుడు తాను విమర్శించిన వ్యక్తితో అంటకాగుతూ.. పార్టీ అధినేత తీరుతోనే నష్టపోయామని బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం పార్టీ వ్యతిరేకం కాదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. 'మీరు మీ పార్టీ అధినేత కేటీఆర్‌ను విమర్శించడం.. ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలను బాహాటంగా తప్పుపట్టడం పార్టీ వ్యతిరేక చర్య కాదా? మీ ఫాంహౌస్‌లు, అక్రమంగా ఇచ్చిన పర్మిషన్లు.. ఆంధ్రా దోస్తులకు ఇచ్చిన నజరానాలు.. క్విడ్ ప్రోకో దందాలతో మీ పార్టీని పాతాళంలోకి నెట్టింది మీరు కాదా?' అని కవిత నిలదీశారు. నిన్నటి బీఆర్ఎస్ మీటింగ్‌లో ఓ రైతు ఫోన్ మాట్లాడుతుంటే 'నీ పెండ్లామా!? అంత అర్జెంటా!? అని అహంకారంతో అతని భార్యనే అవమానించారని మండిపడ్డారు. అలాగే ఓ మహిళా సాయం కోరి వస్తే 'నా కోసం కన్నావా' అని అమ్మనే అవమానించారని ఆరోపించారు. 'గుంటనక్కలో పడిపోయి పెద్ద మనిషినే తప్పు బడుతున్నావ్.. బీఆర్ఎస్‌కు గోతిని తవ్వుతున్నావ్' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కూర్చున్న కొమ్మనే నరుక్కున్నట్టు.. పార్టీలో మీ వైఫల్యాన్ని.. మీ చేతగానితనాన్ని బీఆర్ఎస్ అధినేతపై మోపుతున్నావు అంటే... ప్రత్యక్ష రాజకీయాల్లో మీ స్థానం ఏమిటో అర్థమవుతుందా? నిమజ్జనోత్సవంలో ఎంతమంది సోషల్ మీడియాను బతిమాలుకున్నారో ఆ గణేశ్ మహారాజుకు, మీ అంతరాత్మకు తెలుసు. నేను నీలాగా విషనాగుల మాటలు విని మాట్లాడను.. నిర్దిష్టమైన ఆధారాలతోనే మాట్లాడుతాను.. నాతో పెట్టుకోకు!' అంటూ కేటీ ఆర్‌ను ఉద్దేశించి ఎక్స్‌లో కవిత పోస్ట్ చేశారు.









AICC PRESS RELEASE

Elections to the Legislative Council of Telangana

The Congress President, Shri Mallikarjun Kharge, has approved the following persons as party candidates for the forthcoming biennial elections to the Telangana Legislative Council from the Graduates' Constituencies:

| Names of Constituencies | Selected Candidates |
|---|---|
| 1. Mahabubnagar-Ranga Reddy-Hyderabad | Shri Sama Rammohan Reddy |
| 2. Nalgonda-Khammam-Warangal | Shri Ramreddy Sarvotham Reddy |

For favour of Publication.

(K.C. VENUGOPAL)
General Secretary AICC
29th September, 2026

## రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్లు

# రెడ్డి సామాజిక వర్గానికే..!

**- కాంగ్రెస్ నిర్ణయంపై సామాజిక ప్రాతినిధ్యంపై ప్రశ్నలు**
**బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అవకాశం ఎక్కడ?**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ శాసన మండలి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి సామ రామ్మోహన్ రెడ్డి, నల్గొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలను అభ్యర్థులుగా కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. ఇద్దరూ రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే కావడంతో అభ్యర్థుల ఎంపికపై సామాజిక ప్రాతినిధ్యంపై చర్చ మొదలైంది. రెండు కీలక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ఎంపిక చేయడంపై బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పట్టభద్రుల నియోజకవర్గాల్లో విద్యావంతులైన వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లు ఉన్న నేపథ్యంలో, అభ్యర్థుల ఎంపికలో సామాజిక వైవిధ్యానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అభ్యర్థుల ఎంపికకు ముందు కాంగ్రెస్ పార్టీ పరిశీలనలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన పలువురి పేర్లు ఉన్నట్లు వార్తలు వచ్చినప్పటికీ, తుది ప్రకటనలో రెండు స్థానాలకూ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులనే ఎంపిక చేయడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. "సామాజిక న్యాయం, సమానత్వం, అన్ని వర్గాల ప్రాతినిధ్యం" గురించి రాజకీయ పార్టీలు మాట్లాడుతున్న సమయంలో, అదే అంశం టికెట్ల కేటాయింపులో ఎంతవరకు అమలవుతోందన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. బీసీలకు ప్రాతినిధ్యం ఎక్కడ?, ఎస్సీలకు ప్రాతినిధ్యం ఎక్కడ?, ఎస్టీలకు ప్రాతినిధ్యం ఎక్కడ?, మైనారిటీలకు ప్రాతినిధ్యం ఎక్కడ? ఇది అభ్యర్థుల వ్యక్తిగత అర్హతలు లేదా సామర్థ్యంపై ప్రశ్న కాదు. టికెట్ల పంపిణీలో సామాజిక సమతుల్యత ఉండాలా? లేదా? అన్నదే ప్రధాన చర్చ. రెండు స్థానాల్లోనూ ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సామాజిక ప్రాతినిధ్యంపై ఎలాంటి వివరణ ఇస్తుందో వేచి చూడాలి.

**జై భీమ్ ప్రశ్న**

"తెలంగాణలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన పట్టభద్రులు ఉన్నప్పుడు... రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లోనూ ఒకే సామాజిక వర్గానికి అవకాశం ఎందుకు?"

# కేంద్ర మంత్రి పాటిల్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్29 జైభీమ్ న్యూస్:** తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా అనుమతులు ఇప్పించాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఢిల్లీలో ఇవాళ (మంగళవారం) జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా తుమ్మిడిహట్టి బ్యారేజీని ఎఫ్ఆర్ఎల్ ం152 మీటర్ల స్థాయిలో నిర్మించేందుకు తెలంగాణ, మహారాష్ట్ర మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా చూడాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ కోరారు. ఆ స్థాయిలో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ఆధారంగా నీటిని ఎల్లంపల్లికి తరలించేందుకు వీలుంటుందని తెలిపారు. దాంతో నీటి తరలింపునకు అవసరమయ్యే విద్యుత్ వినియోగం, వ్యయం తగ్గుతుందని వివరించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐఎస్), డిండి ఎత్తిపోతల పథకం (డీఎల్ఐఎస్), సీతారామ సాగర్ బహుళార్థక ప్రాజెక్టు (ఎస్ఎస్ఎంపీ), గౌరవెల్లి రిజర్వాయర్లకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్యావరణ అనుమతులకు మార్గదర్శకాలను జారీ చేస్తామని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అనుమతుల జాప్యంతో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరుగుతోందని రేవంత్ తెలిపారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరగా మంజూరు చేయాలని సీఎం రేవంత్ విన్నవించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించామని, నీటిపారుదల ప్రణాళిక, అంతర్రాష్ట్ర అంశాలకు సంబంధించిన అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు తాము చర్చిస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. అలాగే, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఆధ్వర్యంలో చేపడుతున్న టెలీమెట్రీ యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని సీఆర్ పాటిల్‌ను కోరారు.





మొదటి దశ టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటుకు అవసరమైన రూ.4.15 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటు త్వరగా పూర్తి చేయడంతో పాటు రెండు, మూడో దశలకు సంబంధించిన యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటిపారుదల) ఆదిత్యనాథ్ దాస్, సీఎం సెక్రటరీ మాణిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.




# పోగొట్టుకున్న ఫోన్లు అప్పగించిన పోలీసులు

**పాపన్నపేట ,సెప్టెంబర్29 జైభీమ్ న్యూస్:** పోగొట్టుకున్న ఫోన్లో రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో పాపన్నపేట పోలీసులు మెదక్ జిల్లాలో ప్రథమ స్థానం నిలిచారు. వివరాల్లోకెళ్తే గత కొంతకాలంగా వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న ఫోన్ల బాధితులు మీసేవ ద్వారా కంప్లైంట్ చేశారు. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 601 ఫోన్లను పోలీసులు గుర్తించగా అందులో 589 సెల్ ఫోన్లు ( 98 శాతం) రికవరీ చేసి బాధితులకు అందజేశారు. మంగళవారం సైతం మరో 12 ఫోన్లు రికవరీ చేసి పోగొట్టుకున్న బాధితులకు ఫోన్లను అప్పగించారు. ఈ 12 ఫోన్ల విలువ రూ.2,4500 విలువ ఉంటుంది. పోగొట్టుకున్న ఫోన్లను అతి త్వరలోనే గుర్తించి రికవరీ చేసి బాధితులకు అందజేయడంలో పాపన్నపేట పోలీసులు జిల్లాలోని ప్రథమ స్థానంలో నిలిచారు. గతంలో సైతం పెద్ద ఎత్తున ఫోన్లు రికవరీ చేసి డిఎస్పి చేతుల మీదుగా అందజేశారు. పోయిన ఫోన్లను రికవరీ చేసి అందజేయడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో విలాసవంతమైన విల్లాలు

మొదటిపేజీ తరువాయి

సామాన్య ప్రజల ఆరోగ్యాలు క్షీణించిపోయేవరకు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తెగతిప్పల పెడుతున్నారని మండిపడ్డారు. నిజాయితీగా జరగాల్సిన పనులకు కూడా పెద్ద ఎత్తున డబ్బులు ఆశిస్తున్న అధికారులు సామాన్య ప్రజలను మనోవేదనకు గురి చేయడం పట్ల ప్రతి ఒక్కరూ తీవ్రంగా స్పందించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని దోపిడీల కన్నా భూదోపిడి చాలా ప్రమాదకరమైనదని ఎంత రహస్యంగా కబ్జాలు చేసిన వాటి అక్రమాలన్నీ కాలక్రమమైన వెలుగులోనికి వస్తూనే ఉంటాయని గుర్తు చేశారు. కబ్జాలు చేయడానికి ఉపయోగిస్తున్న భూపత్రాలన్నీ అక్రమమైనవేనని తరాలు మారిన అక్రమ పత్రాల జాబితాలు మారవని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రకమైన భూకబ్జాల దందా వ్యాపారం నడుస్తుందని అందులో ప్రధానంగా సామాన్యుల భూములను అన్యాయంగా,అక్రమంగా కబ్జాలు పెట్టి కబ్జాలు పెడుతున్న భూములలో విలాసవంతమైన భవనాలు విలాసవంతమైన విల్లాలు నిర్మిస్తూ కోట్లాది కోట్ల రూపాయలకు అమ్ముకుంటూ కోట్లకు పరిగెడుతున్న భూకబ్జాదారులు ఏకంగా ప్రభుత్వాలను ప్రభుత్వ వ్యవస్థలను ప్రభుత్వ వ్యవస్థలలో పనిచేస్తున్న అధికారులను ఉన్న పాటుగా శాసించే స్థాయికి ఎదుగుతున్నారని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలో దర్జాగా కట్టబడుతున్న విలాసవంతమైన విల్లాల లిస్టులను వాటి జాబితాలను ప్రభుత్వ భూముల లెక్కలను పరిశీలిస్తూ అట్టి విలాసవంతమైన భవనాల నిర్మాణాలకు సహకరించినటువంటి అధికారుల వివరాలను వెలికి తీసి వాళ్ల భరతం పట్టాలని కోరారు. ప్రభుత్వ భూములైన ప్రైవేట్ భూములైన అనుమతులతో సంబంధం లేకుండా పైపెచ్చుగా భవనాల నిర్మిస్తున్నారని వాటిని అడ్డుకుంటున్న ప్రజాసంఘాల నుండి ఉద్యమకారుల నుండి జర్నలిస్టుల నుండి రక్షణ పొందుకోవడం కోసం అధికారులు భూకబ్జాదారులు ఏకమై ఒకరి మీద ఒకరు న్యాయస్థానాలలో కేసులు వేసుకుంటూ కాలయాపన పేర్ల మీద కబ్జాల పర్వాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు.

**అదుపుతప్పుతున్న అధికారుల పద్ధతి.**

రాష్ట్రంలో ఎక్కడ చూసినా రెవెన్యూ మున్సిపల్ రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారుల పద్ధతి అదుపుతప్పుతుందని సొంత ఉద్యోగ ధర్మం కన్నా వ్యాపార ధర్మంపై ఎక్కువగా మొగ్గు చూపుతూ పైసా వ్యాపారంపై మక్కువతో భూ వ్యాపారాలకు పాల్పడుతున్న వ్యక్తులకు, భూకబ్జాలు చేస్తున్న బడా భూకబ్జాదారులకు బహిరంగంగానే సహకరిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడడాన్ని గతంలో ఎప్పుడూ చూసి ఉండమన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతి జిల్లాలో జరుగుతున్న జిల్లా స్థాయి రెవెన్యూ రివ్యూ సమావేశాలకు హాజరవుతూ అధికారుల బాగోతాల పట్ల అధికారుల అధికార దుర్వినియోగాల పట్ల అధికారులు,అధికారులు భూకబ్జాలకు సహకరిస్తున్న విధానాల పట్ల క్షేత్రస్థాయి సమాచారం తెప్పించుకొని సమావేశాల్లోనే అధికారులను బహిరంగంగా హెచ్చరిస్తుండడమే కాకుండా కబ్జాల విధానాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూనే భూభారతి చట్టంపై ఇంకా ప్రజల్లో అవగాహన కల్పించకపోవడం ప్రభుత్వానికి తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని అధికారులకు తెలుపుతూనే పేదలను సామాన్యులను సతాయించకూడదని రెవెన్యూ కార్యాలయాలు పేదలకు అండగాను సామాన్యులకు రక్షణగాను నిలుస్తూ సమస్యల పరిష్కారాలకు తగిన సమయంలో మార్గాలను చూపాలని పదేపదే హెచ్చరిస్తున్నప్పటికిని ప్రభుత్వ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా అధికార దుర్వినియోగంతో పాటు పైసా వ్యాపారాలకు ఎక్కువగా మక్కువ చూపుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న భూకబ్జాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయన్నారు. ఇదే రీతిగా భూకబ్జాలు కొనసాగితే రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్రమైన నష్టం వాటిల్లే ఆస్కారం ఉందని గుర్తు చేశారు. చివరకు ఎమ్మార్వోలు రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధుల మాటలను కూడా లెక్కచేయకుండా ఆయా కార్యాలయాల్లో నిజాయితీగా పని చేస్తున్న సిబ్బందిపై కక్షగడుతూ నిందలపాలు చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని మొత్తం మీదుగా పైస వ్యాపారం కోసం మాత్రమే అధికార విధులు నిర్వహిస్తున్న



అధికారుల పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటే తప్ప ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయాలు దారిలోపడే ఆస్కారం లేదని ప్రజల హెచ్చరిస్తున్నారన్నారు. కేవలం రెవెన్యూ కార్యాలయాల లోసుగులను గుప్పిట్లో పెట్టుకుని ఖరీదైన భూములను కబ్జాలు చేస్తూ విలాసవంతమైన విల్లాలు నిర్మించుకుంటున్న భూకబ్జాదారులు పెరిగిపోతున్నంత కాలం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములకు రక్షణ లభించే ఆస్కారమే లేదని గుర్తు చేశారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా అద్భుతమైన ఫలితాలను సాధించిపెడుతూ హైదరాబాద్ ప్రాంతాన్ని భవిష్యత్ తరానికి మాదిరిగా తీర్చిదిద్దుతుండగా మరోవైపు హైదరాబాద్ ప్రాంతంలోనే విలాసవంతమైన భూకబ్జా విల్లాల దందా కొనసాగుతుండగా తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడే ప్రయత్నంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ భూములను రక్షించే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వమే అంతర్మధనంలో పడే ఆస్కారాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. ప్రభుత్వ భూములను రక్షించే క్రమంలో ప్రతి మండలంలోని ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లను ప్రజలకు అవగాహన పెంచడం కోసం మండల రెవెన్యూ కార్యాలయాలలోని వెబ్సైట్లో గాని నోటీసు బోర్డులలో గాని లిస్టుల వారిగా జాబితాలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం తన నిజాయితీని కాపాడుకోవడంతో పాటు మండల కార్యాలయాల్లో పనిచేస్తున్న రెవెన్యూ అధికారుల అధికార విధులను చక్కపరిచే విధంగా ఉన్నతమైన చొరవ చూపాలని కోరారు.

# తెలుగు భాష ఉన్నతికి నూతన సాహిత్య ఆవిష్కరణలు అవసరం

**-కేయూ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**

**కేయూ క్యాంపస్, 29 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**



తెలుగు భాష అభివృద్ధి, పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సాంకేతిక యుగంలో పుస్తక పఠనానికి దూరమవుతున్న విద్యార్థుల్లో చదివే అలవాటును పెంపొందించాల్సిన అవసరం ఉందని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో సోమవారం తెలుగు విభాగం, మడికొండ స్పందన కళానికేతన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు విభాగ విశ్రాంత సహాయ ఆచార్యులు డాక్టర్ పెద్ది వెంకటయ్య రచించిన 'శబ్ద వాహిని (నానీలు)', 'సాహితీ చంద్రిక (వ్యాస సంపుటి)', 'అంబేద్కర్ మళ్లీ పుట్టాడు (నాటిక)' గ్రంథాల ఆవిష్కరణ--అంకితోత్సవం నిర్వహించారు.తెలుగు విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని, సాహిత్య ప్రాధాన్యతను వివరించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు పుస్తక పఠనానికి దూరమవుతున్నారని, ఇలాంటి పుస్తకావిష్కరణ కార్యక్రమాలు వారిలో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు సాహిత్యంపై స్ఫూర్తిని కలిగిస్తాయని అన్నారు. తెలుగు భాషను పరిరక్షించడంతో పాటు మరిన్ని నూతన సాహిత్య ఆవిష్కరణలు జరగాలని ఆకాంక్షించారు.కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ తెలుగు భాషను బతికించుకోవడంతో పాటు భావితరాలకు దాని వైభవాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలుగు భాషా సాహిత్య అభివృద్ధికి రచయితలు, సాహితీవేత్తలు, విద్యార్థులు మరింతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా 'శబ్ద వాహిని (నానీలు)' గ్రంథాన్ని తెలుగు విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య పాకనాటి జ్యోతికి, 'సాహితీ చంద్రిక (వ్యాస సంపుటి)' గ్రంథాన్ని దివంగత తెలుగు విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య పేర్వారం జగన్నాథంకు వారి తరఫున కుమారులు పేర్వారం శంకర్ రావు, పేర్వారం శ్రీనాథ్‌లకు, 'అంబేద్కర్ మళ్లీ పుట్టాడు (నాటిక)' గ్రంథాన్ని డాక్టర్ చిర్రా రాజుకు అంకితం చేశారు.కార్యక్రమంలో గ్రంథ రచయిత డాక్టర్ పెద్ది వెంకటయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్, కాళోజీ పురస్కార గ్రహీత వి.ఆర్. విద్యార్థి, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. నరసింహ చారి, తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎం. లింగయ్య, విశ్రాంత ఆచార్యులు జి. కిషన్ ప్రసాద్, డాక్టర్ వాసిరెడ్డి కృష్ణారావు, డాక్టర్ పొరెడ్డి రంగయ్య, డాక్టర్ కర్రె సదాశివ, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బి. స్వామి నాయక్, ఆచార్య వరలక్ష్మి, ఆచార్య అమరావేణి తదితరులు పాల్గొన్నారు.




## ఈఎస్ఐ ఆసుపత్రి కార్మికులకు 8 నెలలుగా జీతాలు లేవు

**- తక్షణం చెల్లించకపోతే సమ్మె: ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ**

**వరంగల్, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రిలో పనిచేస్తున్న సుమారు 55 మంది కాంట్రాక్ట్ శానిటేషన్, సెక్యూరిటీ కార్మికులకు ఫిబ్రవరి నుంచి ఎనిమిది నెలలుగా జీతాలు చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ అన్నారు.కార్మికులకు సుమారు పది నెలలుగా పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులు కూడా జరగలేదని ఆరోపించారు. మంగళవారం ఆసుపత్రి వద్ద కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి, అనంతరం అధికారులను కలిసి సమస్యలపై చర్చించారు.జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపుల విషయంలో ఆసుపత్రి యాజమాన్యం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నరసింహ పేర్కొన్నారు. తక్షణమే బకాయి జీతాలు చెల్లించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈఎస్ఐ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా, అనంతరం సమ్మెతో సహా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గన్నారపు రమేష్, జక్కు రాజు గౌడ్, తడిగెల సంధ్యారాణి, కార్మికులు భాస్కర్ల సతీష్, మణిప్రసాద్, రజిత, విజయ, రేణుక, హారతి, మధుసూదనాచారి, రాజు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు రాసుకునే అవకాశం కల్పించాలని కేయూ విద్యార్థి సంఘం వినతి



**కేయూ క్యాంపస్, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 2000--2014 మధ్య ఇయర్‌వైజ్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు రాసుకునే అవకాశం కల్పించాలని కేయూ విద్యార్థి సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్లకు వినతి పత్రం సమర్పించారు.ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు చెందిన పలువురు విద్యార్థులు బ్యాక్‌లాగ్ సబ్జెక్టుల కారణంగా డిగ్రీ పూర్తి చేయలేకపోతున్నారని, వారికి ప్రత్యేకంగా ఇయర్‌వైజ్ పరీక్షలు నిర్వహించి అవకాశం కల్పించాలని వారు కోరారు. విద్యార్థుల విజ్ఞప్తిపై కేయూ అధికారులు సానుకూలంగా స్పందించి, కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి అనుమతి విషయాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు.వినతిపత్రం సమర్పించిన వారిలో అభిరామ్, రాంబాబు, కరీంనగర్ గంగయ్య, తాళ్లపల్లి రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేడిసి, సీకేఎం కళాశాలలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్స్‌ని నియమించాలి

**- విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి**

**- స్వేరో స్టూడెంట్స్ యూనియన్**

**హనుమకొండ, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**




కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, సీకేఎం కళాశాల తక్షణమే రెగ్యులర్ ప్రిసిపాల్స్ నియమించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం కేడీసీ కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుమారు రెండేళ్లుగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వ్యవస్థ కొనసాగుతున్నప్పటికీ కళాశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రిన్సిపాల్ గుర్రం శ్రీనివాస్ తరగతి గదులను తొలగించి సెమినార్ హాల్‌గా మార్చడంతో సుమారు 500 మంది విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు.అదేవిధంగా కళాశాల మరుగుదొడ్లలో నీటి సదుపాయం లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారని, కళాశాలలో మంచినీటి సమస్య కూడా ఉందని తెలిపారు. ఈ సమస్యలను విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పలుమార్లు కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని సాయికుమార్ ఆరోపించారు.విద్యార్థులు సమస్యలపై ప్రశ్నించినప్పుడు వారిని లక్ష్యంగా చేసుకుని పరీక్షల్లో ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలపై కళాశాల యాజమాన్యం అధికారికంగా స్పందించాల్సి ఉంది.కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రస్తుత ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్థానంలో తక్షణమే రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమించాలని సాయికుమార్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే సీకేఎం కళాశాలలో రెగ్యులర్ ప్రిన్సిపల్ కావాలని విద్యార్థులు ఆందోళన చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారు అని తక్షణమే ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ ప్రిన్సిపాల్ ని రెండు కాలేజీలకు పంపాలని కోరుతున్నారు.కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి శివకుమార్, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యక్షుడు, కార్యదర్శులు రాజ్‌కుమార్, వంశీతో పాటు స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నాయకులు కార్తీక్, నాగరాజు, బంటి, శ్రీనాథ్, సిద్ధూ, వంశీ, శ్రావణ్, గణేష్, ముకేష్, లక్ష్మణ్, విఘ్నేష్, అభి, పవన్‌కుమార్, బన్నీ, వినయ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

**ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**రాజమహేంద్రవరం,29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**





పేదలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.మంగళవారం తన నివాసంలో 'మన ఇల్లు--మన గౌరవం' కార్యక్రమంలో భాగంగా పీఎంఏవై పథకం కింద పట్టణ ప్రాంతానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేశారు. సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే అర్హులైన పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ.2.50 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోనూ పెద్ద సంఖ్యలో ఇళ్లకు మంజూరులు జరుగుతున్నాయని, రాబోయే మూడేళ్లలో అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యమని చెప్పారు. కాలనీల్లో రహదారులు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.కార్యక్రమంలో 62 మంది లబ్ధిదారులకు రూ.44.30 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ఆయన వివరించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, హౌసింగ్ డీఈ విజయ స్కంద, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఎల్లాపూర్ వద్ద రోడ్డు ప్రమాదం.. విశ్రాంత ఉద్యోగి మృతి

**- ట్యాంకర్ డ్రైవర్‌పై కేసు నమోదు**

**హసన్‌పర్తి, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లాపూర్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 74 ఏళ్ల విశ్రాంత ఉద్యోగి మృతి చెందారు. ఎల్కతుర్తి గ్రామానికి చెందిన విశ్రాంత ఆయుర్వేద ఉద్యోగి సందెల మాణిక్యం (74) పని నిమిత్తం తన టీవీఎస్ జూపిటర్ స్కూటీ (టిఎస్ 03 ఈ 5898)పై హనుమకొండకు వెళ్లి తిరిగి ఎల్కతుర్తి వస్తుండగా ప్రమాదం జరిగింది. మధ్యాహ్నం సుమారు 1:10 గంటల సమయంలో ఎల్లాపూర్ వద్ద ఎల్కతుర్తి వైపు నుంచి హనుమకొండ వైపు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్ (టిఎస్ 12 యూడీ 5824) అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి మాణిక్యం ప్రయాణిస్తున్న స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మాణిక్యం అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనను గమనించిన ఆటో డ్రైవర్ శంబాల సుమన్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో, వారు 108 అంబులెన్స్ ద్వారా మాణిక్యాన్ని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య ఐ. కృప జాకబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. ట్యాంకర్ డ్రైవర్ జరీ అహ్మద్ (తండ్రి: రవి, జయగిరి, హసన్‌పర్తి మండలం)పై బిఎన్ఎస్ సెక్షన్ 106(1) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హసన్‌పర్తి సీఐ ఎ. మహేందర్ తెలిపారు.



సామాజిక శాస్త్రవేత, కవి, రచయిత, డా. మేడపాటి ఇమ్మానుయేల్

## మన పిల్లల భద్రతే మన ప్రథమ బాధ్యత

**అమరావతి, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

నేటి సమాజంలో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్ సూచించారు. పిల్లలకు చిన్న వయస్సు నుంచే వ్యక్తిగత, సామాజిక, ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని తెలిపారు. పిల్లలకు తప్పక నేర్పించాల్సిన ముఖ్యమైన భద్రతా నియమాలను ఆయన వివరించారు.

1. రహస్యాలను దాచకూడదు:

ఎవరైనా "ఇది మనిద్దరి మధ్యే సీక్రెట్.. అమ్మకు, నాన్నకు చెప్పొద్దు" అని చెబితే పిల్లలు అంగీకరించకూడదు. వెంటనే ఆ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పేలా అవగాహన కల్పించాలి.

2. ఆన్‌లైన్‌లో అప్రమత్తత అవసరం:

ఆన్‌లైన్ గేమ్స్, చాటింగ్ సమయంలో ఎవరైనా ఇంటి చిరునామా, ఫోన్ నంబర్, పాఠశాల వివరాలు లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఇవ్వకూడదు. అనుమానాస్పదంగా అనిపించిన విషయాలను వెంటనే తల్లిదండ్రులకు లేదా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలి.

3. తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్త:

తల్లిదండ్రుల అనుమతి లేకుండా ఎవరితోనూ బయటకు వెళ్లకూడదని, తెలియని వ్యక్తుల వాహనాల్లో ఎక్కకూడదని పిల్లలకు స్పష్టంగా చెప్పాలి.

4. 'వద్దు' అని చెప్పే ధైర్యం:

ఎవరైనా చేసే ప్రవర్తన లేదా స్పర్శ తమకు అసౌకర్యంగా అనిపిస్తే మొహమాటపడకుండా గట్టిగా "వద్దు" అని చెప్పే ధైర్యాన్ని పిల్లల్లో పెంపొందించాలని సూచించారు.'పిల్లల భద్రత కేవలం వారి ఒక్కరి బాధ్యత కాదు.. సమాజంగా మనందరి బాధ్యత. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలతో భద్రతకు సంబంధించిన అంశాలపై తరచుగా మాట్లాడాలి. పిల్లలు తమకు ఎదురయ్యే ప్రతి విషయాన్ని స్వేచ్ఛగా తల్లిదండ్రులతో పంచుకునే వాతావరణాన్ని కల్పించాలి" అని డా. మేడపాటి ఇమ్మానుయేల్ తెలిపారు.

## కాకినాడ ఏ160పై అక్టోబర్ 1న సమావేశం




**- నగర అభివృద్ధిపై పౌరుల సూచనల స్వీకరణ**

**కాకినాడ, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకినాడ పురపాలక సంఘం ఏర్పడి 160 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నగర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2026 అక్టోబర్ 1, గురువారం ప్రాథమిక స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు సంఘం ప్రతినిధి రమణరాజు తెలిపారు.కాకినాడ పురపాలక సంఘం 1886 నవంబర్ 1న ఏర్పడిందని, 2005 జనవరి 5న మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ అయిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల పరిధిలో కాకినాడ నగరంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా అవసరాలు, భవిష్యత్ ప్రణాళికలపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామికవాదులు, నగర అభివృద్ధిని కోరుకునే పౌరులు సమావేశానికి హాజరై తమ సూచనలు, సలహాలు అందించాలని రమణరాజు కోరారు.సమావేశానికి హాజరు కాలేని వారు కూడా నగర అభివృద్ధికి సంబంధించిన తమ సూచనలు, సలహాలను 9948146999 నంబర్‌కు పంపవచ్చని తెలిపారు. అనంతరం నిర్వహించే విస్తృత స్థాయి సదస్సులో సూచనలను చర్చించి, తీర్మానం ద్వారా ముఖ్యమంత్రికి నివేదిక అందించనున్నట్లు వెల్లడించారు.

సమావేశ వివరాలు:

తేదీ: 1 అక్టోబర్ 2026, గురువారం

సమయం: ఉదయం 10:30 గంటల నుంచి

మధ్యాహ్నం 12:30 గంటల వరకు

వేదిక: వివేకానంద పార్కు ఎదురుగా, జవహర్ వీధి, సూర్యారావుపేట, కాకినాడ--533001నగర అభివృద్ధిపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ సమావేశానికి ఆహ్వానితులేనని పౌర సంక్షేమ సంఘం తరఫున రమణరాజు తెలిపారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా
బుధవారం 30- 09- 2026
www.jaibheemtv.com






## పూర్తయిన కలెక్టరేట్‌ను వెంటనే ప్రారంభించాలి

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ నూతన వరంగల్ జిల్లా కలెక్టరేట్‌ను ఎందుకు ప్రారంభించడం లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై ఆయన ఆధ్వర్యంలో ఓ సిటీ క్యాంపు కార్యాలయం నుంచి నూతన వరంగల్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద బూడిద గుమ్మడికాయలు కొట్టి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రారంభం కాకపోవడంతో జిల్లా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల పనుల కోసం హనుమకొండకు వెళ్లాల్సి వస్తోందని అన్నారు. జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలను వరంగల్‌లో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. పదవుల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.వరంగల్ చారిత్రక ప్రాధాన్యతకు అనుగుణంగా నూతన కలెక్టరేట్ వద్ద కాకతీయ కీర్తి తోరణం ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టరేట్‌ను వెంటనే ప్రారంభించకపోతే భవిష్యత్‌లో క్యాంపు కార్యాలయాల ముట్టడితో సహా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, మాజీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్, జలగం రంజిత్, సీనియర్ నాయకులు కుసుమ సతీష్, వంగాల సమ్మిరెడ్డి, రత్నం సతీష్ షా, సముద్రాల పరమేశ్వర్, మాజీ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, మల్లాడి తిరుపతిరెడ్డి, బాకం హరిశంకర్, గోకుల రాణా ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా విద్యార్థుల నేతృత్వ సమావేశం



**వరంగల్, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ 47వ డివిజన్‌లోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల నేతృత్వ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ చదువు, ప్రగతి, ప్రతిభ, ప్రాజెక్టులు, విజయాలు తదితర అంశాలను తల్లిదండ్రులకు స్వయంగా వివరించారు. కార్యక్రమానికి నారాయణ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయ ఆర్ అండ్ డీ ప్రతినిధి సంగీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ సమావేశాలకు భిన్నంగా ఉపాధ్యాయులు మాట్లాడటానికి బదులుగా విద్యార్థులే తమ విద్యా ప్రగతిని తల్లిదండ్రులకు వివరించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత అని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. వరంగల్ జోనల్ డీజీఎం రిజ్వాన్ ఇమ్రాన్ మాట్లాడుతూ విద్యార్థి తన తరగతి ప్రయాణం, రూపొందించిన ప్రాజెక్టులు, సాధించిన విజయాలను తల్లిదండ్రులకు వివరించడమే విద్యార్థి నేతృత్వ సమావేశం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేవలం మార్గదర్శకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రదర్శనలను శ్రద్ధగా పరిశీలించి, వారి ప్రతిభను ప్రత్యక్షంగా గుర్తించి అభినందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు తేజావత్ అనిత, జోనల్ కోఆర్డినేటర్లు ఆకుల సాయికృష్ణ, శ్యామల, శిరీష, వి.పీలు అనూష, మౌనిక, అకడమిక్ డీన్ గణేష్, ఏఓ గుంపుల చేరాలు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మమ్మ, నానమ్మలు, తాతయ్యలను గౌరవించాలి

- చిన్నారుల్లో వయోవృద్ధుల పట్ల ప్రేమానుబంధాలు పెంపొందించాలి : కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హన్మకొండ, సెప్టెంబర్ 29 (జై భీమ్ న్యూస్)**





అమ్మమ్మ, నానమ్మలు, తాతయ్యలను చిన్నారులు ఎల్లప్పుడూ గౌరవిస్తూ వారి ప్రేమాభిమానాలను పొందాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. అక్టోబర్ 1న నిర్వహించే అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ న్యూశాయంపేట (పోచంపల్లి)లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మమ్మ--నానమ్మ, తాతయ్యలు--మనవలు, మనవరాళ్ల మధ్య ఆత్మీయానురాగాలు, ప్రేమను పెంపొందించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ చాహత్ బాజ్ పాయికి అంగన్వాడీ చిన్నారులు, పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళ్లకు గంతలు కట్టుకుని తమ అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలను గుర్తించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బెలూన్లతో వారిని హత్తుకుని కొంతదూరం నడిచారు. తమ అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలతో ఉన్న అనుబంధం, ప్రేమానురాగాల గురించి విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలతో ఎంతో ఆత్మీయ అనుబంధం ఉంటుందని అన్నారు. ఈ ప్రేమానుబంధం జీవితాంతం కొనసాగాలని ఆకాంక్షించారు. వయోవృద్ధుల నుంచి లభించే ప్రేమ, ఆప్యాయతలను చిన్నారులు ఎల్లప్పుడూ పొందాలని సూచించారు. వయోవృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ మాట్లాడుతూ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో వయోవృద్ధుల వారోత్సవాలను వివిధ కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల్లో వయోవృద్ధుల పట్ల గౌరవం, ప్రేమ, బాధ్యతా భావాన్ని పెంపొందించేందు కు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయ ని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్నారులతో అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలను ప్రేమగా చూసుకుంటామని ప్రతిజ్ఞ చేయిం చారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీలకు సీమంతం కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశా ల విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, ఎంఈవో మనోజ్ కుమార్, జీసీడీవో సునీత, ఏసీడీపీవో సింధూరాణి, హెచ్ఎం ఉప్పలయ్య, ఎన్‌జీవో అధ్యక్షురాలు అనితా రెడ్డి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్య క్షులు చంద్రమౌళి, దేవాచారి, దామోదర్, తేరాల యుగంధర్, ఎఫ్ఆర్‌వో రవికృష్ణ, డీఎంసీ కళ్యాణి, డీసీ సుమలత, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ వృత్తి విద్యా కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- టాయిలెట్లు, మరుగుదొడ్లు వెంటనే ఏర్పాటు చేయాలి ఎస్ఎఫ్ఐ

**హనుమకొండ, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**




హనుమకొండ ప్రభుత్వ జూనియర్ వృత్తి విద్యా కళాశాలలో విద్యార్థులకు అవసరమైన టాయిలెట్లు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు.మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళాశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కళాశాలలోని టాయిలెట్లు, మరుగుదొడ్లు వినియోగానికి అనుకూలంగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కళాశాల పరిసరాల్లో గడ్డి పెరిగిపోవడంతో విషపురుగుల సంచారం కూడా ఉందని విద్యార్థులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు.కొన్ని తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు సరిగా పనిచేయడం లేదని పేర్కొన్నారు. సమస్యలను గతంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే టాయిలెట్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బీరెడ్డి జశ్వంత్, జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరి సాయికుమార్, భానుప్రసాద్, రాజ్‌కుమార్, సందీప్, ప్రశాంత్, వినోద్ సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏహెచ్ఎస్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ





**ఏటూరునాగారం, 29 సెప్టెంబర్ 2026(జై భీమ్ న్యూస్)**

ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి లెనిన్ వత్సల్ టోప్పో ఐఏఎస్ మంగళవారం రామంజాపూర్‌లోని ఏహెచ్ఎస్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీఓ పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న బోధనా విధానం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల రికార్డులు, అకాడమిక్ సంబంధిత వివరాలను కూడా పరిశీలించారు. విద్యార్థులు విద్యలో ముందుకు సాగేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పీఓ సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సమస్యలు మరియు అవసరాలపై సిబ్బందితో పీఓ వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, అవసరమైన సౌకర్యాలు అందేలా అధికారు లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పీఓ ఆకస్మిక తనిఖీ సందర్భంగా పాఠశాల సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## మహిళా ఉత్పత్తులకు మార్కెట్ పెంచాలి

- నైపుణ్య శిక్షణ, బ్రాండింగ్‌పై దృష్టి
- పప్పు మిల్లు ఆధునీకరణ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుపై సమీక్ష ..
- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్,29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలకు నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు వారు తయారు చేసే ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు.జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వీ హబ్ డైరెక్టర్ ఊహ, సంబంధిత శాఖల అధికారులతో కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. మహిళల ఉత్పత్తుల నాణ్యత పెంపు, బ్రాండింగ్, మార్కెటింగ్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలపై చర్చించారు.గ్రామీణ మహిళలకు స్థానిక వనరులతో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు పెంచేందుకు వీ హబ్ సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పర్వతగిరి మండలంలోని పప్పు మిల్లు ఆధునీకరణ, వర్ధన్నపేట మండలం ఇల్లందలో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనలపై కూడా సమావేశంలో సమీక్షించారు.కార్యక్రమంలో డీఆర్డీవో నాగ పద్మజ, ఆర్డీవో సుమ, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్, వీ హబ్ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రూ.11,085 కోట్లతో పల్లె పండుగ 3.0.. ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ హర్షం..

**అమరావతి: 29 సెప్టెంబర్ 2026(జై భీమ్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో రూ.11,085 కోట్లతో చేపట్టనున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన పేర్కొన్నారు. పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సర్వతోముఖ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. డిప్యూటీ సీఎం ఆలోచన, కార్యాచరణతో పల్లెలు ప్రగతిపథంలో ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, గ్రామీణ మౌలిక వసతులు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంలో పల్లె పండుగ కార్యక్రమం కీలకంగా ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. రూ.11,085 కోట్ల భారీ వ్యయంతో చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.

# వృద్ధులకు ప్రేమ, గౌరవమే మనోధైర్యం

**- చిన్ననాటి నుంచే పిల్లలకు పెద్దల పట్ల మర్యాద నేర్పించాలి**

**- కలెక్టర్ చాహత్ వాజ్‌పై**

**హనుమకొండ, 29 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**



వృద్ధులకు కుటుంబ సభ్యులు అందించే ప్రేమ, గౌరవం, ఆప్యాయత వారిలో మనోధైర్యాన్ని పెంచుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ వాజ్‌పై అన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలకు పెద్దల పట్ల ప్రేమ, గౌరవం, మర్యాద చూపేలా తల్లిదండ్రులు తీర్చి దిద్దాలని సూచించారు.వృద్ధుల వారోత్సవాలను పురస్కరించుకుని స్త్రీ, శిశు సంక్షేమం, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శాయంపేట పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు, తల్లిదండ్రులు, తాతయ్యలు, అమ్మమ్మల మధ్య ఉండాల్సిన ప్రేమ, బాధ్యతలపై అవగాహన కల్పించారు.కుటుంబ వ్యవస్థ బలంగా ఉండాలంటే పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను గుర్తించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ తగ్గిపోవడంతో పిల్లలు పెద్దల అనుభవాలకు దూరమవుతున్నారని, తల్లిదండ్రులు ఉద్యోగాలతో బిజీగా ఉండటం, పిల్లలకు తగిన సమయం కేటాయించకపోవడం వల్ల టీవీ, సెల్‌ఫోన్, అపరిచితులతో పరిచయాలు వంటి అంశాల ప్రభావం పెరుగుతోందని తెలిపారు.ఇంట్లో తాతయ్యలు, అమ్మమ్మలు ఉంటే పిల్లలకు తమ అనుభవాలను పంచుతూ మంచి మార్గనిర్దేశం చేయగలరని, తద్వారా వారిని బాధ్యతగల పౌరులుగా తీర్చి దిద్దడంలో కుటుంబ పెద్దల పాత్ర కీలకమని అన్నారు.వృద్ధుల పోషణ, రక్షణ చట్టం--2007, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్‌పై కార్యక్రమంలో అవగాహన కల్పించారు. వృద్ధులకు కుటుంబ సభ్యుల నుంచి ఇబ్బందులు ఎదురైనా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చని, ఉచిత న్యాయ సహాయం అందుతుందని సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు. వృద్ధులను వేధించడం, అగౌరవపరచడం వంటి చర్యలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని వివరించారు.కార్యక్రమంలో గ్రాండ్ పేరెంట్స్, పిల్లలకు ఆటలు, పాటలు నిర్వహించడంతో పాటు చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్ధులను గౌరవిస్తూ, వారి హక్కులను పరిరక్షిస్తామని పాల్గొన్నవారు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ విశ్వజ, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి, సీడీపీఓలు, ఎఫ్‌ఆర్‌ఓ రవికిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పలయ్య, సీనియర్ సిటిజన్స్ యుగేందర్, చంద్రమౌళి, దేవాచారి, దామోదర్, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







## హనుమకొండ పూర్వ డీపీఆర్ఓ అయూబ్ ఖాన్‌పై విచారణకు ఆదేశం

**- విచారణ అధికారిగా డీఆర్ఓ శ్రీనివాస్‌ను నియమించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**హన్మకొండ, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండలో సమాచార, ప్రజా సంబంధాల శాఖ అధికారిగా పనిచేసి ప్రస్తుతం వరంగల్ మహానగర పాలక సంస్థలో ప్రజా సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్న అయూబ్ ఖాన్‌పై విచారణకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. ఈ మేరకు విచారణ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌ను నియమించారు. 2026--2028 సంవత్సరాలకు జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో అవకతవకలు, అక్రమాలు చోటుచేసుకున్నాయం టూ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మంగళవారం కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కమిటీ సభ్యులు చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను తేల్చేందుకు కలెక్టర్ విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. పది మందితో కూడిన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ రెండు దఫాలుగా సమావేశమై జర్నలిస్టుల దరఖాస్తులను పరిశీలించినట్లు సభ్యులు తెలి పారు. అర్హత కలిగిన జర్నలిస్టులను గుర్తిస్తూ, అర్హత లేని దర ఖాస్తులను పెండింగ్‌లో ఉంచుతూ కమిటీ తీర్మానాలు చేసినట్లు పేర్కొన్నారు. అయితే కమిటీ సిఫారసులను పక్కనపెట్టి అక్రిడి టేషన్ కార్డుల జారీ జరిగిందని సభ్యులు ఆరోపించారు. రాజకీయ నాయకుల వద్ద పనిచేసే వ్యక్తులు, రియల్ ఎస్టేట్ రంగా నికి చెందినవారు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు సైతం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆరోపణలను విచారణలో పరిశీలించాల్సి ఉంది. అదేవి ధంగా డీపీఆర్ఓ అయూబ్ ఖాన్ సమక్షంలో జరిగిన రెండు అక్రిడిటేషన్ కమిటీ సమావేశాలకు సంబంధించిన జాబితా లను తమకు అందించడం లేదని సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అక్రిడిటేషన్ ప్రక్రియలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ మేరకు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు గాడిపల్లి మధు, బీఆర్ లెనిన్, గడ్డం కేశవమూర్తి, మస్కపురి సుధాకర్, కంకణాల సంతోష్, బొల్ల అమర్, గోకారపు శ్యాం, వల్లాల జగన్, ఎన్. బుచ్చిరెడ్డి, నయీమ్ తదితరులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ స్పందిస్తూ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌ను విచారణ అధికారిగా నియమించారు. అక్రిడిటేషన్ ప్రక్రియకు సంబంధించిన రికార్డులు, కమిటీ సిఫారసులు, జారీ చేసిన కార్డులు తదితర అంశాలను విచారణలో పరిశీలించే అవకాశం ఉంది. వర్కింగ్ జర్నలిస్టుల ందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, గత జాబితా లో ఉన్న అనర్హులను తొలగించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందించాలని కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కోరారు.



## కేయూలో రవా ఏఐ వ్యవస్థాపకుడు కిరణ్ బాబుతో ఇంటరాక్టివ్ గెస్ట్ సెషన్

**- స్టార్టప్ ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావడంపై విద్యార్థులకు మార్గదర్శకత్వం**

**కేయూ క్యాంపస్, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం కే-హబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ టి-హబ్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా స్టూడెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు కే-హబ్ డైరెక్టర్ ఆచార్య టి. సవితా జ్యోత్స్న తెలిపారు. విశ్వవిద్యాలయ సెనేట్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన రవా ఏఐ వ్యవస్థాపకుడు, సీఈఓ, అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, గూగుల్ మాజీ ఉద్యోగి కిరణ్ బాబుతో ఇంటరాక్టివ్ గెస్ట్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ఆయన తన అనుభవాలను పంచుకున్నారు.2023లో రవా ఏఐ సంస్థను స్థాపించే క్రమంలో ఎదురైన సవాళ్లు, వాటిని అధిగమించిన విధానాన్ని కిరణ్ బాబు వివరించారు. డీప్‌టెక్ స్టార్టప్‌లు, సిలికాన్ వ్యాలీ స్టార్టప్ ఎకోసిస్టమ్‌పై తన అనుభవాలను విద్యార్థులకు వివరించారు. వాస్తవ జీవిత సమస్యలను గుర్తించి, వాటికి సాంకేతిక పరిష్కారాలను రూపొందించడం ద్వారా స్కేలబుల్, పెట్టుబడులకు అనుకూలమైన స్టార్టప్‌లుగా అభివృద్ధి చేసే విధానాలను వివరించారు. విద్యార్థులు తమ ఆలోచనలను విశ్లేషించి, సాధ్యాసాధ్యాలను అంచనా వేసి, మెంటార్లు, ఇంక్యుబేటర్లు, పెట్టుబడిదారుల ముందు ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించేలా ప్రాక్టికల్ మార్గదర్శకత్వం అందించారు.విద్యార్థుల్లో నైపుణ్యాలు, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, స్టార్టప్ స్ఫూర్తిని పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆచార్య సవితా జ్యోత్స్న తెలిపారు.స్టూడెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, నోడల్ ఆఫీసర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో కే-హబ్ జాయింట్ డైరెక్టర్ సిద్ధార్థ్, ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు. సెషన్ బుధవారం కూడా కొనసాగుతుందని ఆచార్య సవితా జ్యోత్స్న తెలిపారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై అవగాహన కార్యక్రమం

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతిష్టాత్మక "దీదీ కే సాత్ ఏక్ డ్రోన్" పథకంలో భాగంగా వ్యవసాయంలో శాస్త్ర సాంకేతికత వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు రాజు రైతులకు డ్రోన్ పనితీరు, దాని ప్రయోజనాలు, సబ్సిడీ పొందే విధానం గురించి క్షుణ్ణంగా వివరించారు. మహిళలు, గ్రామీణ నిరుద్యోగ యువకులు డ్రోన్ పైలెట్ శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందే మార్గాలను వివరించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆడెపు విక్రమ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు."ప్రధాని మోదీ ఆలోచన ప్రకారం వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను తీసుకురావడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చు. డ్రోన్ల ద్వారా మందులు చల్లడం, పంటల పర్యవేక్షణ చేయడం వల్ల సమయం, కూలీ ఖర్చు కలిసి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో డ్రోన్లను అందిస్తోంది. దీనిని గ్రామీణ యువత, మహిళలు సద్వినియోగం చేసుకుని డ్రోన్ పైలెట్లుగా ఉపాధి అవకాశాలు పొందాలని" పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, గిరిక రాజిరెడ్డి, రాజారపు రాజు, పెంతల పద్మ, సునీత, సుమన్, గణేష్ తదితర రైతులు, ప్రాంత కళాశాల విద్యార్థులు,పాల్గొన్నారు.

## వరంగల్ నగర మహిళలకు రాజనాల శ్రీహరి పిలుపు




**- అక్టోబర్ 3, 4 తేదీల్లో వాసంతి ఎక్స్‌పో ఆధ్వర్యంలో మెగా చీరలు, ఆభరణాల ప్రదర్శన**

**వరంగల్, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ నగర మహిళలకు వాసంతి ఎక్స్‌పో ఆధ్వర్యంలో మెగా చీరలు, ఆభరణాల ప్రదర్శన అందుబాటులోకి రానుందని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజనాల శ్రీహరి తెలిపారు. హంటర్ రోడ్‌లోని డి-కన్వెన్షన్ హాల్‌లో అక్టోబర్ 3, 4 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ మెగా ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. వాసంతి ఎక్స్‌పో ప్రొప్రైటర్ వాసంతి రాజనాల శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి ఎగ్జిబిషన్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ మహిళలను ఆకట్టుకునే లేటెస్ట్ డిజైనర్ చీరలు, వెడ్డింగ్ కలెక్షన్స్, వన్‌గ్రామ్ గోల్డ్, ఇమిటేషన్ జ్యువెలరీ వంటి విభిన్న రకాల కలెక్షన్లు ఒకే వేదికపై అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రత్యేక ఆఫర్లతో నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌ను వరంగల్ నగర మహిళలు, ప్రజలు సందర్శించి తమకు నచ్చిన చీరలు, ఆభరణాలను ఎంపిక చేసుకోవాలని ఆయన కోరారు. వివాహాలు, పండుగలు, ఇతర శుభకార్యాలకు అనువైన వివిధ రకాల డిజైన్లు, కలెక్షన్లు ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. మహిళలకు ఒకే చోట విభిన్న రకాల చీరలు, ఆభరణాలను చూసి కొనుగోలు చేసే అవకాశం కల్పించడమే ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ప్రదర్శనను వరంగల్ నగర ప్రజలు పెద్ద సంఖ్యలో సందర్శించి విజయవంతం చేయాలని రాజనాల శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతితో పాటు ఎగ్జిబిషన్ నిర్వాహకులు, పలువురు పాల్గొన్నారు.

## హిందూ కోడ్ బిల్లు కోసం అంబేద్కర్ పోరాటం

**- స్త్రీల హక్కులు, సమానత్వం కోసం చట్టపరమైన సంస్కరణలకు బాటలు వేసిన మహనీయుడు**

**వరంగల్, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన పోరాటంలో హి ందూ కోడ్ బిల్లుకు ప్రత్యేక స్థానం ఉంది. మహిళలకు ఆస్తి, వారసత్వం, వివాహం, విడాకులు వంటి అంశాల్లో చట్టపరమైన హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో ఆయన ఈ బిల్లును ముందుకు తీసుకువచ్చారు.స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా ఉన్న అంబేద్కర్ మహిళలకు సమాన హక్కులు కల్పించడాన్ని సామాజిక సం స్కరణల్లో కీలక అంశంగా భావించారు. అప్పటి హిం దూ వ్యక్తిగత చట్టాల్లో మార్పులు తీసుకువచ్చి మహి ళలకు కుటుంబ ఆస్తిలో హక్కు, వివాహ సంబంధాల్లో రక్షణ, విడాకులకు చట్టబద్ధమైన అవకాశం వంటి అంశాలను బిల్లులో ప్రతిపాదించారు.అయితే హిందూ కోడ్ బిల్లుపై అప్పట్లో తీవ్ర చర్చలు, వ్యతిరేకతలు వ్యక్తమయ్యాయి. మహిళలకు సమాన హక్కులు కల్పించే సంస్కరణలు అమలు కావాలని అంబేద్కర్ పట్టుదలగా ప్రయత్నించారు. బిల్లుకు ఎదురైన రాజకీయ, సామాజిక అడ్డంకుల నేపథ్యంలో ఆయన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు.తరువాత హిందూ వ్యక్తిగత చట్ట సంస్కరణలు విడివిడిగా చట్టాల రూపంలో అమలులోకి వచ్చాయి. మహిళల వారసత్వం,




వివాహం, విడాకులు, దత్తత తదితర అంశాల్లో జరిగిన మా ర్పులకు హిందూ కోడ్ బిల్లు చర్చలు ఒక ముఖ్యమైన పునాది వేశాయి.స్త్రీ విముక్తి కేవలం సామాజిక మార్పు తోనే కాదు.. చట్టపరమైన హక్కులతోనూ సాధ్యమ వుతుందనే ఆలోచనకు అంబేద్కర్ పోరాటం బలమైన ఉదాహరణగా నిలిచింది. మహిళలకు సమానత్వం, గౌరవం, స్వేచ్ఛ కల్పించాలన్న ఆయన దృక్పథం నేటికీ సామాజిక న్యాయ చర్చల్లో ప్రాధాన్యాన్ని కలిగి ఉంది.

హన్మకొండ శ్రీకాంత్
జై భీమ్ న్యూస్ అధికార ప్రతినిధి

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిబంధనలు పాటించాలి

**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు, జాప్యం లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి**
**- ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**

**ములుగు, 29 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

2026--27 వానాకాలం సీజన్‌లో జిల్లాలోని రైతుల నుంచి వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, జాప్యం కలగకుండా అధికారులు, కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జీతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కోసం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మొత్తం 135 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు లోబడి మాత్రమే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యాన్ని విక్రయించిన అనంతరం 48 గంటల్లోగా వారికి చెల్లింపులు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న రకాల ధాన్యాలకు మాత్రమే క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బోనస్‌కు అర్హత కలిగిన రకాల్లో బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్ సెగ్మెంట్, కేఎన్ఎం 1638, డబ్ల్యూజీఎల్ 44, కేఎన్ఎం 7715 రకాలు ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2,461, సీ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,441 మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. రైతులకు ధరలు, నాణ్యత ప్రమాణాలపై స్పష్టమైన సమాచారం అందేలా ప్రతి కొనుగోలు కేంద్రంలో నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర వివరాలను సూచించే ప్రత్యేక బ్యానర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతుల వివరాలను వెంటనే ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతు ధాన్యాన్ని కేంద్రానికి తీసుకొచ్చిన రోజు నుంచి ధాన్యంలో తేమ శాతం కనిష్ట స్థాయి అయిన 17 శాతానికి చేరుకునే వరకు ప్రతిరోజూ తేమను పరిశీలించి, రోజువారీ వివరాలను రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని చెప్పారు. ధాన్యం తూకం విషయంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడరాదని కలెక్టర్ హెచ్చరించారు. రైతుల వరుస క్రమాన్ని ఉల్లంఘించడం, తేమ ప్రమాణాలు లేని ధాన్యాన్ని తూకం వేయడం, రైతులకు అన్యాయం జరిగే విధంగా వ్యవహరించడం వంటి అవకతవకలకు కేంద్ర నిర్వాహకులు పాల్పడకూడదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నిర్వాహకులపై క్రిమినల్ కేసులతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలని, అనంతరం సంబంధిత వివరాలన్నింటినీ ముద్రిత రిజిస్టర్‌లో కూడా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ధాన్యం రవాణా సమయంలో పారదర్శకత ఉండేలా జీపీఎస్ పరికరాలు అమర్చిన వాహనాలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చిన తర్వాత ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని, ధాన్యం కొనుగోలు, తూకం, నమోదు, రవాణా, చెల్లింపుల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర, బోనస్ సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎస్పీ రవీందర్, డీఆర్‌డీఓ రవీందర్, డీసీఓ రామ్ మోహన్, డీఏఓ సురేష్ కుమార్, డీహెచ్ఓ సంజీవరావు, డీఎం, డీసీఎస్ఓ కృష్ణవేణి, జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, ఐకేపీ, పీఏసీఎస్, జీసీసీ, ఎంఎస్‌సీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.









## పేదల వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ అండ

**- రూ.61.61 లక్షల విలువైన 111 చెక్కుల పంపిణీ..**
**- మాజీ మంత్రి కొండా సురేఖ**

**వరంగల్, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు.వరంగల్ ఓసిటీలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం రూ.61 లక్షల 61 వేల 200 విలువైన మొత్తం 111 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్యం ఒక్కసారిగా పెద్ద ఆర్థిక భారాన్ని మోపుతుందని, అలాంటి సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందే ఆర్థిక సహాయం వారికి కొంత ఊరట కల్పిస్తుందని పేర్కొన్నారు.వైద్య చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హులైన పేదలకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో సీఎంఆర్ఎఫ్ కీలకంగా ఉందన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఆమె పేర్కొన్నారు. చికిత్స కోసం సహాయం అవసరమైన అర్హులైన ప్రజలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీఎంఆర్ఎఫ్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో లబ్ధిదారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బవీసీ, రిజిస్ట్రార్‌కు విశ్వవిద్యాలయ గెజిటెడ్ అధికారుల సంఘం కృతజ్ఞతలు



**- కేయూ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తాం..**
**అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తాం**

**కేయూ క్యాంపస్, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేస్తామని విశ్వవిద్యాలయ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు తెలిపారు. విశ్వవిద్యాలయం తమకు అప్పగించే ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేం దుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.ఇటీవల ఆరుగురికి అసిస్టెంట్ రిజిస్ట్రార్లుగా, ఇద్దరికి లైబ్రరీ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించినందుకు కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంకు సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 29న సాయంత్రం విశ్వవిద్యాలయ గెస్ట్‌హౌస్‌లో సంఘ బాధ్యులు డాక్టర్ సుజాత, డాక్టర్ హబీబుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గెట్‌టుగెదర్ కార్యక్రమంలో వారు మాట్లాడారు. పదోన్నతులు కల్పించడం ద్వారా అధికారులు, సిబ్బందిలో మరింత బాధ్యతతో పనిచేయాలనే ఉత్సాహం పెరిగి ందని తెలిపారు.విశ్వవిద్యాలయ పరిపాలనను మరింత బలోపేతం చేయడంతో పాటు, విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు మెరుగైన సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ రిజి స్ట్రార్లు పంజాల శ్రీధర్, డాక్టర్ మండవ నరసింహారావు, లింగంపల్లి రాము, నూతనంగా పదోన్నతి పొందిన ఎం. భాస్కర్, ఈ. సురేష్‌బాబు, బి. ప్రభాకర్, కే. శ్రీనివాస్, ఎం. సునీల్, కే. భూపాల్‌రెడ్డి, సుమలత, కే. అశోక్‌తో పాటు పలువురు అసిస్టెంట్ రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు












**- ప్రమాద స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన వరంగల్ సీపీ శ్వేత, ఐపీఎస్**

**వరంగల్, 29 సెప్టెంబర్ (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు స మగ్ర చర్యలు చేపట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలను గుర్తించి, భవిష్యత్తులో ప్రమాదాలు పునరావృతం కాకు ండా అవసరమైన రోడ్డు భద్రతా చర్యలను తక్షణమే చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీ స్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్--ఖ మ్మం జాతీయ రహదారి, వరంగల్--కరీంనగర్ జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను సీపీ ఎన్. శ్వేత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి వరంగల్--ఖమ్మం జాతీయ రహదారిపై 14 ప్రాంతా లను, వరంగల్--కరీంనగర్ జాతీయ రహదారిపై 8 ప్రాంతాలను ప్రమాదాలు జరిగే ప్రాంతాలుగా గుర్తించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అధికారిక లెక్కల ప్రకారం గత మూడు సంవత్సరాల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్--ఖమ్మం జాతీయ రహదారిపై 108 రోడ్డు ప్రమా దాలు జరగగా, 80 మంది ప్రాణాలు కోల్పో యారు. అదేవిధంగా వరంగల్--కరీంనగర్ జాతీయ రహదారిపై 79 రోడ్డు ప్రమాదాలు జరగగా, 37 మంది మృతి చెందారు. ఈ గణాంకాలను పరిగణనలోకి తీసుకుని ప్రమా దాల నివారణకు మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలని సీపీ అధికారులకు సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో రహదారి పరిస్థితులు, మలుపులు, సైన్ బోర్డులు, రోడ్డు లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల వేగ నియంత్రణ తదితర అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలకు దారి తీస్తున్న ప్రధాన కారణాలను గుర్తించి, సం బంధిత శాఖలు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. ప్రమాద ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ అవసరమైన రోడ్డు భద్రతా చర్యలను తక్షణమే అమలు చేయాలని సీపీ స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలను రక్షించేందుకు రోడ్డు భద్రతా చర్యల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు సూచించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఎన్‌హెచ్‌ఏఐ, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్, రవాణా, ఎక్సైజ్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
బుధవారం 30- 09- 2026
www.jaibheemtv.com
7

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సాఫీగా

# కొనుగోలు ప్రక్రియ సాగాలి

**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ ఎన్. రవి**




**హన్మకొండ, సెప్టెంబర్ 29 (జై భీమ్ న్యూస్)**
జిల్లాలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా అధికారులు, కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పని చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సెర్ప్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ హనుమకొండ ఆధ్వర్యంలో ఖరీఫ్ 2026--27 సీజన్‌కు ఏర్పాటు చేస్తున్న 65 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పుస్తక నిర్వాహకులు, సీసీలు, ఏపీఎంలతో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందించాల్సిన సౌకర్యాలు, ట్యాబ్ ఎంట్రీ తదితర అంశాలపై అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకొచ్చిన సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన నగదు 24 గంటల్లోగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా, రైతులకు పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. తాగునీరు, షెడ్లు, బ్యానర్లు తదితర అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చినప్పుడు వాతావరణ పరిస్థితుల కారణంగా ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ 5వ తేదీలోగా ప్రారంభించేలా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన ట్యాబ్ ఎంట్రీలను ప్రతిరోజూ అదే రోజు 100 శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ట్యాబ్ ఎంట్రీలో జాప్యం జరగకుండా కేంద్రాల నిర్వాహకులు, సీసీలు, ఏపీఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించే సమయంలో వారికి అవసరమైన సమాచారం అందిస్తూ, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ అధికారి మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి, అడిషనల్ డీఆర్‌డీఓ, డీపీఎంలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల పుస్తక నిర్వాహకులు, సీసీలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ భవన్‌కు వచ్చి

# కన్నీరుమున్నీరవుతున్నారు

**హైదరాబాద్, సెప్టెంబర్29 జైభీమ్ న్యూస్:**
తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ విషయమై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. 2016లో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ట్రాన్స్ కోలో అంటే విద్యుత్ శాఖలో ఉండే ప్రతీ టెండర్‌ను ఎస్సీలకు 15శాతం, బీసీలకు 27శాతం, ఎస్టీలకు 10శాతం కాంట్రాక్టులు ఇవ్వాలని ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సంకల్పించింది. ఇచ్చింది కూడా అన్నారు. 100 కాంట్రాక్టులుంటే బరాబర్ 15శాతం, బీసీలకు 27శాతం, ఎస్టీలకు 10శాతం వచ్చేవి. దీనికి రోస్టర్ పద్ధతిన ఇచ్చారు. మాకు నిన్న, ఈ రోజు నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన కాంట్రాక్టర్లు ఈ రోజు జనతాగ్యారేజ్ అని పిలవబడుతున్న ఈ తెలంగాణ భవన్‌కు వచ్చి వాళ్ళు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.కేసీఆర్ టైంలో 33/11 అంటే సబ్ స్టేషన్లు మాకు రోస్టర్ పద్ధతిలో ఇచ్చేశారు. ఒక్కో సబ్ స్టేషన్ వర్క్ ఎగ్జిక్యూట్ చేయడానికి దాదాపు 1.5-2 కోట్ల రూపాయలు వస్తాయి. మెటీరియల్ అంతా కూడా డిపార్ట్‌మెంట్ వనరుల నుంచి వస్తుంది.. కానీ ఈ రోజు వాళ్ల పొట్ట కొట్టిర్రు. కేసీఆర్ హయాంలో రోస్టర్ పద్ధతి పాటించి వీళ్లకు టెండర్లు ఇస్తూనే వాళ్లకు ఈఎండీ కూడా రద్దు చేశారు. కానీ ఈ రోజు 300 సబ్‌స్టేషన్ల నిర్మాణ కాంట్రాక్టులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాల్సి వస్తుందని కుట్ర చేస్తున్నారని.. అందుకే సబ్‌స్టేషన్లను ప్రత్యేక ప్యాకేజీలుగా విభజించి కాంట్రాక్టులు వారికి రాకుండా చేస్తున్నారని మండిపడ్డారు.ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన భట్టి విక్రమార్క శాఖలోని ఆ వర్గానికి అన్యాయం జరిగితే ఇంకెక్కడ న్యాయం జరుగుతుంది..? అని ప్రశ్నించారు. నల్గొండ పరిధిలోని సబ్‌స్టేషన్ నిర్మాణ కాంట్రాక్టులను కోమటిరెడ్డి పృథ్వీ రెడ్డికి చెందిన లక్ష్మీ కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు ఇచ్చారన్నారు.

# ఉర్సుగుట్ట ఎంజేపీటీబీసీడబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్

**51 మంది విద్యార్థులకు హెచ్‌పీవీ టీకాలు.. అవగాహన కల్పించిన వైద్య సిబ్బంది**

**వరంగల్, 29 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**
వరంగల్‌లోని ఉర్సుగుట్ట ఎంజేపీటీబీసీ డబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూపీహెచ్‌సీ ఎస్ఆర్ఆర్ తోట ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ/పీ.ఓ. (సీహెచ్ఐ) డాక్టర్ ప్రకాష్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 14--15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రాముఖ్యత, ప్రయోజనాలు, హెచ్‌పీవీ వైరస్ కారణంగా వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో వ్యాక్సిన్ పాత్రపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం అర్హత కలిగిన 51 మంది విద్యార్థులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి మాట్లాడుతూ కిశోర బాలికల ఆరోగ్య పరిరక్షణలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కీలకమైనదని తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అర్హులైన విద్యార్థులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు నివారణ చర్యలు ఎంతో ముఖ్యమని, వ్యాక్సినేషన్‌పై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవసరమైన అవగాహన కల్పించాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ జోషి, పీఓ (ఎన్‌టీఈపీ), డాక్టర్



అనిత, వైద్యాధికారి యూపీహెచ్‌సీ ఎస్ఆర్ఆర్ తోట, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలపై ప్రత్యేక దృష్టి పెడతాం.

**నెల్లూరు జిల్లా, 29 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం రామాపురంలో రూ.11,085 కోట్లతో గ్రామీణాభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ నిధుల్లో కేంద్ర వాటా రూ.5,391 కోట్లు కాగా.. రాష్ట్ర ప్రభుత్వం రూ.5,694 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ సందర్భంగా రామాపురానికి నెల్లూరు, ప్రకాశం, కడప, నంద్యాల జిల్లాల నుంచి లక్షలాది మంది కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు తరలి వచ్చారు. దీంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కాగా, ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, ఫరూఖ్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. పల్లె పండుగ 3.0 ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'పల్లె పండుగ 3.0ని రూ. 11,085 కోట్లతో ప్రారంభించాం. గ్రామాల్లో అద్భుతమైన మార్పునకు నాంది పలుకుతున్నాం. ఏపీని పునర్నిర్మాణం చేస్తామని 2024లో చెప్పాం. మీరు వేసిన ఓటు వృథా కాలేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో ముందుకెళ్తోంది. 2024 కంటే ఇంకా ఎక్కువ హవా ఇప్పుడు కొనసాగుతోంది. పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని మా ఆడబిడ్డలు సంకేతాలిస్తున్నారు. గ్రామాలను అభివృద్ధి చేస్తున్న పవన్‌కు అభినందనలు. పంచాయతీరాజ్ శాఖలో పవన్ మార్క్ చూపించారు. కేంద్ర పథకాలను ఫాలోఅప్ చేసుకుంటూ పల్లెల్లో పనులు చేస్తున్నాం. వైసీపీ ప్రభుత్వంలో పల్లెలు కన్నీరు పెట్టుకున్నాయి. ఆ ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులూ రాకుండా చేసింది' అని పేర్కొన్నారు. పేదలపై ప్రత్యేక దృష్టి పెడతాం. ఆర్థిక అసమానతలు తొలగించడమే మా ధ్యేయం. ఎన్నికలకి ముందు పరిస్థితులు ఎవరూ మరిచిపోకూడదు. రూ.10 లక్షల కోట్లు అప్పు వారసత్వంగా ఇచ్చి వెళ్లారు. నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన నాకే మతి పోయింది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేర్చింది. సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ చేశాం. గతేడాది లక్ష మంది ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలని చేశాం. ఈ ఏడాది ఐదు లక్షల మందిని పారిశ్రామికవేత్తలని చేస్తాం. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలను, పెట్టుబడులను తరిమేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. వెలిగొండ ప్రాజెక్టుకి నేనే శంకుస్థాపన చేశాను.. నేనే ప్రారంభించాను. వెలిగొండ ఫేస్-2 కూడా పూర్తి చేస్తాం. నెల్లూరు, మార్కాపురం ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తాం. ఉదయగిరి నియోజకవర్గం పండ్ల తోటల హబ్‌గా తయారవుతుంది' అని చంద్రబాబు చెప్పారు.

## వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై

# రైతులకు అవగాహన

**- కేవీకే మామునూరులో డ్రోన్ ద్వారా పంటలపై పిచికారీపై ప్రత్యక్ష ప్రదర్శన**
**- డా. అరుణ్ జ్యోతి, సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి, కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు**




**మామునూరు, 29 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**
వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సాగు పనులను మరింత సులభతరం చేయడంతో పాటు సమయం, శ్రమ, ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించుకునేలా రైతులకు అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), మామునూరు ఆధ్వర్యంలో వ్యవసాయ డ్రోన్ల వినియోగం, ప్రాధాన్యత, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ అవకాశాలు, డ్రోన్ ఆపరేషన్‌పై అవగాహన--శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డా. అరుణ్ జ్యోతి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికతకు ప్రాధాన్యత పెరుగుతోందని తెలిపారు. పంటల పర్యవేక్షణ, పురుగులు--తెగుళ్ల గుర్తింపు, పురుగు మందులు, సూక్ష్మపోషకాలు, ఇతర వ్యవసాయ ఇన్‌పుట్‌లను సమర్థవంతంగా పిచికారీ చేయడంలో డ్రోన్లు ఉపయోగపడతాయని వివరించారు. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేయడం ద్వారా రైతుల సమయం, శ్రమను ఆదా చేయడంతో పాటు ఇన్‌పుట్ వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కూలీల కొరత, సమయాభావం వంటి పరిస్థితుల్లో డ్రోన్ సాంకేతికత రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం సస్య రక్షణ శాస్త్రవేత్త డా. రాజు రైతులకు డ్రోన్ ఆపరేషన్‌పై సమగ్ర శిక్షణ అందించారు. వ్యవసాయ డ్రోన్ల రకాలు, వాటి ముఖ్య భాగాలు, బ్యాటరీ నిర్వహణ, పిచికారీ ట్యాంక్, నాజిల్ ఎంపిక, నీటి పరిమాణం, ద్రావణం తయారీ, పిచికారీ విధానం, ఎకరాకు అవసరమైన ద్రావణ పరిమాణం, డ్రోన్ నిర్వహణ, భద్రతా జాగ్రత్తలను వివరించారు. డ్రోన్‌ను ఉపయోగించే సమయంలో పంట పరిస్థితి, గాలి వేగం, నాజిల్ ఎంపిక, పిచికారీ ఎత్తు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ ద్వారా పంటపై పిచికారీ చేసే విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా ప్రదర్శించారు.

డ్రోన్‌ను ఎలా ఆపరేట్ చేయాలి, పిచికారీ ట్యాంక్‌లో ద్రావణాన్ని ఎలా నింపాలి, నాజిల్ వ్యవస్థను ఎలా ఉపయోగించాలి, పంటపై ఏ విధంగా పిచికారీ చేయాలి, వినియోగం అనంతరం డ్రోన్‌ను ఎలా నిర్వహించాలి అనే అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. దీంతో రైతులు డ్రోన్ సాంకేతికతను ప్రత్యక్షంగా పరిశీలించి, దాని పనితీరుపై అవగాహన పొందారు. అలాగే వ్యవసాయ డ్రోన్ల కొనుగోలు, వినియోగానికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

డ్రోన్ సామర్థ్యం, బ్యాటరీలు, కెమెరాలు, సెన్సర్లు, పిచికారీ వ్యవస్థ తదితర సాంకేతిక అంశాలను బట్టి వాటి ధరలు మారుతాయని తెలిపారు. వ్యక్తిగత రైతులతో పాటు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీఓలు), సహకార సంఘాలు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు ప్రభుత్వ పథకాల ద్వారా లభించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని డ్రోన్ సేవలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. డ్రోన్ వినియోగానికి అవసరమైన శిక్షణ, ధృవీకరణ, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పంటలపై అనుమతించబడిన ఉత్పత్తులను మాత్రమే సూచించిన మోతాదులో పిచికారీ చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. డ్రోన్‌ను శిక్షణ పొందిన వ్యక్తుల ద్వారా మాత్రమే ఆపరేట్ చేయాలని, బ్యాటరీలు, పిచికారీ వ్యవస్థ, ఇతర పరికరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికత ప్రాధాన్యతతో పాటు డ్రోన్ కొనుగోలు, ప్రభుత్వ సహాయం, సబ్సిడీ అవకాశాలు, ఆపరేషన్, నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, పంటలపై పిచికారీ విధానం వంటి అంశాలపై సమగ్ర అవగాహన లభించింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాగు పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం ఉందని ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
బుధవారం 30- 09- 2026
www.jaibheemtv.com




## నీరు తగినంత తీసుకోకపోతే వచ్చే అనారోగ్య సమస్యలు..!

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

శరీరంలో నీటి శాతం తగ్గినప్పుడు రకరకాల సమస్యలు తలెత్తుతాయి. శరీరంలో నీరు తక్కువగా ఉండడంతో జాగ్రత్తలు తీసుకోకపోతే ఈ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి తగినంత నీరు అందనప్పుడు శరీరంలో డీహైడ్రేషన్ ఏర్పడుతుంది. ఇది ప్రతి ఒక్కరినీ డీహైడ్రేట్ చేస్తుంది. అయితే, శరీరంలో నీరు లేకపోవడం వల్ల అనేక లక్షణాలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. తలనొప్పి: మీకు తీవ్రమైన తలనొప్పి ఉంటే, మీ శరీరం డీహైడ్రేట్ అయినట్లు తెలుసుకోండి. నీటి కొరత వల్ల.. శరీరం అలాంటి సంకేతాలను పంపుతుంది. ఈ సందర్భంలో, మెదడుకు రక్త ప్రసరణ, ఆక్సిజన్ లేకపోవడం వల్ల నిర్జలీకరణం సంభవిస్తుంది. ఆహార కోరికలు: మీరు నిర్జలీకరణానికి గురైనప్పుడు, ఆకలి, దాహం మధ్య వ్యత్యాసాన్ని మర్చిపోవడం సులభం. దాహం, ఆహారం కోసం ఆరాటపడటం, అతిగా తింటారు. దీని వల్ల మీ గొంతు కూడా ఎండిపోతుంది. దీని వల్ల అజీర్ణం, మలబద్ధకం సమస్యలు వస్తాయి. నోటి దుర్వాసన: ఇది నీటి కొరత వల్ల వస్తుంది. నోటి నుండి తరచుగా దుర్వాసన వస్తుంది. తక్కువ నీరు త్రాగడం వల్ల మీ గొంతు ఎండిపోతుంది. దీని వలన మీ నోటిలో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది.

## నిమ్మ గడ్డితో ఎన్ని ప్రయోజనాలో..



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

అప్పుడప్పుడు కొంతమంది అనుకోకుండా మూడ్ ఆఫ్‌లోకి వెళుతుంటారు. ఆ మానసిక స్థితిని సెట్ చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. మానసిక స్థితి ఆఫ్‌లో ఉన్నప్పుడు తాజా అనుభూతిని కలిగించే మొక్కను ఇదివరకే కనుగొన్నారు. ఆ మొక్కల్లో ఒకటే నిమ్మ గడ్డి. నిమ్మ గడ్డి అనేక లక్షణాలను కలిగి ఉంది. దాని రిఫ్రెష్ సువాసన మానసిక స్థితిని మెరుగుపరచడమే కాకుండా అనేక ఇతర ప్రయోజనాలను కూడా ఉన్నాయి. ఈ నిమ్మ గడ్డిని హెర్బ్‌గా కూడా ఉపయోగిస్తారు. దాని నూనె అనేక ఆరోగ్య సమస్యలను నయం చేయడానికి, పరిమళ ద్రవ్యాల తయారీలో కూడా ఉపయోగిస్తారు. దీన్ని ఇంట్లో కూడా సులభంగా పెంచుకోవచ్చు. ప్రస్తుతానికి, నిమ్మ గడ్డి వల్ల కలిగే ప్రయోజనాలు, దానిని ఎలా ఉపయోగించవచ్చో తెలుసుకుందాం. నిమ్మగడ్డితో మానసిక ప్రశాంతత.. మీ మానసిక స్థితిని మెరుగుపరచడానికి నిమ్మ గడ్డి సువాసన బాగా పనిచేస్తుంది. దీని సువాసన వేసవిలో తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మీరు దాని నూనెను ఆయిల్ డిఫ్యూజర్‌లో ఉంచి ఉపయోగించవచ్చు. ఇది మీ ఇంటిని అంతటా ఆహ్లాదకరమైన సువాసనను వ్యాప్తి చేస్తుంది. లెమన్ గ్రాస్ తో రోగనిరోధక శక్తి.. లెమన్ గ్రాస్ తో టీ తయారు చేసి తాగవచ్చు. ఒక కప్పు వేడి నిమ్మ గడ్డి టీని సిప్ చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందంటున్నారు నిపుణులు. రోగనిరోధక శక్తిని పెంచడానికి ఇది ఒక రుచికరమైన మార్గం. జీర్ణ సమస్యలకు చెక్.. పొట్ట సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో నిమ్మగడ్డి రసం సహాయపడుతుంది. లెమన్ గ్రాస్ టీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అపాన వాయువు, తిన్న తర్వాత అసౌకర్యంగా అనిపించడం వంటి సాధారణ జీర్ణ సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. చర్మ సౌందర్యానికి.. నిమ్మ గడ్డి ఆరోగ్యానికి మాత్రమే కాకుండా చర్మానికి కూడా మేలు చేస్తుంది. మొటిమలు, జిడ్డు చర్మంతో ఇబ్బంది పడే వారు తమ చర్మ సంరక్షణలో నిమ్మగడ్డిని చేర్చుకోవాలి. ఇది యాంటీ బాక్టీరియల్, సహజ ప్రక్షాళనగా పనిచేస్తుంది. ఈ నీళ్లతో ముఖం కడుక్కోవచ్చు లేదా గ్రైండ్ చేసి ఫేస్ ప్యాక్ లా వేసుకోవచ్చు.

## హసన్‌పర్తి రెవెన్యూ కార్యాలయంపై

# ఆరోపణల వెల్లువ

- ఫైళ్ల నిర్వహణ, నాలా కన్వర్షన్లు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లపై సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్
- అక్రమాలకు అడ్డగా హసన్ పర్తి మండల రెవెన్యూ కార్యాలయం
- ఎమ్మార్వో దురుసు తనంపట్ల తీవ్ర విమర్శలు చేస్తున్న మండల ప్రజలు
- ఎమ్మార్వో లాగ్ ఇన్ లో నమోదు అవుతున్న ఫైల్లు అన్ని విచారణ లేకుండానే ఎందుకు తొలగించబడుతున్నాయి
- సాధారణ ఫైళ్లపై తీవ్రమైన వేధింపులకు గురించేస్తున్నారంటు ఆరోపణలు
- కారణం లేకుండా లాగ్ ఇన్ ఫైళ్లన్ని తొలగించిన విధానంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు
- ఒకవైపు జిల్లా కలెక్టర్ నిజాయితీగా సేవాలాందిస్తుండగా మరోవైపు ఎమ్మార్వో వేధింపులు ఎక్కువవుతున్నాయంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు
- వంగపహాడ్ వ్యక్తికి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం రెండుగుంటలు భూమి అడిగిందెవారు
- ఫీల్డ్ ఎక్వారీ నిర్వహించకుండా ఫైల్లు ఎందుకు రిజెక్ట్ చేశారు.
- ఎమ్మార్వో తన కార్యాలయంలో నిర్వహించిన విధుల పట్ల ఫైళ్ల నిర్వహణ పట్ల విజిలెన్స్ విచారణ చేపట్టాలని ప్రజల డిమాండ్
- బాధితుల ఉసురు పోసుకుంటున్న ఎమ్మార్వో కిరణ్ కుమార్?
- జేసీ ఆర్డీఓ మందలించిన పద్ధతి మారని ఎమ్మార్వో కార్యాలయ తీరు...
- నాలా కన్వేర్షన్ లలో ఎన్ని ఫైల్లు క్లియర్ అయ్యాయి ఎన్ని ఫైళ్లు ఆగాయి





**హన్మకొండ జిల్లా/హసన్‌పర్తి, 29 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండల రెవెన్యూ కార్యాలయంలో ఫైళ్ల నిర్వహణ, ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలు, దరఖాస్తుల పరిష్కార విధానం, అధికారుల వ్యవహారశైలిపై మండల ప్రజల నుంచి పలు ఆరోపణలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎమ్మార్వో లాగిన్‌లో నమోదవుతున్న కొన్ని ఫైళ్లను పూర్తి స్థాయి విచారణ లేకుండానే తొలగిస్తున్నారనే ఆరోపణలు, సాధారణ రెవెన్యూ సేవలకు సంబంధించిన దరఖాస్తుల విషయంలోనూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ఫైల్‌ను రిజెక్ట్ చేయడానికి ముందు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించారా? సంబంధిత రికార్డులను పరిశీలించారా? దరఖాస్తుదారుడికి నోటీసు ఇచ్చారా? రిజెక్షన్‌కు స్పష్టమైన కారణాలను ఫైల్‌లో నమోదు చేశారా? అనే అంశాలపై ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ఎమ్మార్వో లాగిన్‌లో నమోదైన ఫైళ్లకు సంబంధించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని పరిష్కరించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎన్ని రిజెక్ట్ చేశారు, ఎన్ని ఫైళ్లను తొలగించారు అనే పూర్తి వివరాలను పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా లాగిన్‌లో నమోదైన ఫైళ్లను తొలగించినట్లయితే వాటిని ఏ అధికారి ఆదేశాల మేరకు తొలగించారు? తొలగించడానికి కారణం ఏమిటి? సంబంధిత నోట్‌ఫైల్‌లో కారణాలు నమోదు చేశారా? దరఖాస్తుదారులకు సమాచారం ఇచ్చారా? అనే అంశాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. ఫైళ్ల నిర్వహణలో పారదర్శకత లేకపోతే ప్రజల్లో అనుమానాలు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రతి దరఖాస్తుకు సంబంధించిన ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించాలని కోరుతున్నారు. మరోవైపు వంగపహాడ్‌కు చెందిన ఓ వ్యక్తి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న సందర్భంలో రెండు గుంటల భూమి అడిగారనే ఆరోపణ స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ఆరోపణకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కాలేదు. అసలు ఎవరు భూమి అడిగారు? ఏ సందర్భంలో అడిగారు? దానికి సంబంధించి ఏమైనా ఆధారాలు లేదా రికార్డులు ఉన్నాయా? దరఖాస్తు ఫైల్‌పై ఏ అధికారులు పరిశీలన చేశారు? అనే అంశాలను ఉన్నతాధికారులు విచారించి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని విచారణలో తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, వాస్తవం కాదని తేలితే అధికారిక రికార్డుల ఆధారంగా స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అదేవిధంగా కొన్ని రెవెన్యూ ఫైళ్లను ఫీల్డ్ ఎంక్వైరీ నిర్వహించకుండానే రిజెక్ట్ చేశారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దరఖాస్తుదారుడి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ఫైల్‌ను తిరస్కరించారా? లేక సంబంధిత అధికారులు ఫీల్డ్ విచారణ నిర్వహించారా? నిర్వహించినట్లయితే దానికి సంబంధించిన నివేదిక ఎక్కడ ఉంది? అనే అంశాలపై విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. ఫైల్ రిజెక్షన్‌కు కారణాలను స్పష్టంగా నమోదు చేయడం, సంబంధిత వ్యక్తికి సమాచారం అందించడం వంటి ప్రక్రియలు పాటించబడ్డాయా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని అంటున్నారు. రెవెన్యూ కార్యాలయంలో సాధారణ సేవలకు సంబంధించిన ఫైళ్ల విషయంలోనూ దరఖాస్తుదారులు పదేపదే కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని కొందరు ఆరోపిస్తున్నారు. చిన్నచిన్న ధ్రువపత్రాలు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు, భూములకు సంబంధించిన దరఖాస్తులు, ఇతర రెవెన్యూ సేవల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు ప్రక్రియపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని వారు కోరుతున్నారు. దరఖాస్తు ఏ దశలో ఉంది, ఏ అధికారి వద్ద ఉంది, ఏ పత్రాలు అవసరం, ఇంకా ఏ చర్యలు తీసుకోవాల్సి ఉంది అనే వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తే అనవసరమైన ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొంటున్నారు. మరోవైపు ఎమ్మార్వో కార్యాలయ పనితీరుపై జేసీ, ఆర్డీఓ స్థాయి అధికారులు గతంలో మందలించినప్పటికీ కార్యాలయ తీరులో మార్పు కనిపించడం లేదనే ఆరోపణలు కూడా ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. గతంలో ఉన్నతాధికారులు ఏవైనా సూచనలు లేదా ఆదేశాలు ఇచ్చి ఉంటే వాటిని కార్యాలయ స్థాయిలో అమలు చేస్తున్నారా లేదా అనే అంశంపై కూడా పరిశీలన జరపాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు పునరావృతం కాకుండా రెవెన్యూ సేవలపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. హసన్‌పర్తి మండలంలో నాలా కన్వర్షన్‌కు సంబంధించిన ఎన్ని ఫైళ్లు వచ్చాయి? ఎన్ని ఫైళ్లు క్లియర్ అయ్యాయి? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? ఎన్ని తిరస్కరించారు? పెండింగ్ లేదా రిజెక్షన్‌కు కారణాలేమిటి? అనే వివరాలను ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతి ఫైల్‌కు సంబంధించిన దరఖాస్తు తేదీ, ప్రస్తుత స్థితి, సంబంధిత అధికారుల పరిశీలన, క్షేత్రస్థాయి విచారణ వివరాలు, నిర్ణయానికి సంబంధించిన కారణాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని కోరుతున్నారు. నాలా కన్వర్షన్ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, దరఖాస్తుదారులందరికీ నిబంధనల ప్రకారం సమానంగా సేవలు అందించాలని ప్రజలు అంటున్నారు.

హసన్‌పర్తి మండల రెవెన్యూ కార్యాలయంలో గత కొంతకాలంగా నమోదైన ఫైళ్లను సమగ్రంగా పరిశీలిస్తే అసలు పరిస్థితి ఏమిటో స్పష్టమవుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఎమ్మార్వో లాగిన్‌లో నమోదైన దరఖాస్తులు, పరిష్కరించిన ఫైళ్లు, పెండింగ్ ఫైళ్లు, రిజెక్ట్ చేసిన ఫైళ్లు, తొలగించిన ఫైళ్లు, ఫీల్డ్ ఎంక్వైరీ నివేదికలు, నోట్‌ఫైళ్లు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ దరఖాస్తులు, నాలా కన్వర్షన్ ఫైళ్లు తదితర రికార్డులను పరిశీలించాలని కోరుతున్నారు. ఫైళ్లను తొలగించడం లేదా రిజెక్ట్ చేయడం వెనుక నిబంధనల ప్రకారం కారణాలు ఉన్నాయా? సంబంధిత అధికారుల ఆదేశాలు ఉన్నాయా? అనే అంశాలను కూడా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్ కార్యాలయంలో ఫైళ్ల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలు, దరఖాస్తుల పరిష్కార విధానంపై విజిలెన్స్ లేదా ఉన్నతస్థాయి అధికారులతో సమగ్ర విచారణ చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా లాగిన్‌లో నమోదైన ఫైళ్లపై డిజిటల్ రికార్డులు, నోట్‌ఫైళ్లు, ఫీల్డ్ విచారణ నివేదికలు, రిజెక్షన్ కారణాలు, పెండింగ్ వివరాలను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు వాస్తవం కాదని తేలితే సంబంధిత రికార్డులను ప్రజల ముందు ఉంచి అనుమానాలను నివృత్తి చేయాలని కోరుతున్నారు.

జిల్లా స్థాయిలో ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మండల స్థాయిలో రెవెన్యూ కార్యాలయంపై ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోందని పలువురు పేర్కొంటున్నారు. ప్రజలకు సంబంధించిన రెవెన్యూ ఫైళ్లను నిబంధనల ప్రకారం పరిష్కరించడంతో పాటు ప్రతి దరఖాస్తుకు సంబంధించి స్పష్టమైన స్థితిని తెలియజేయాలని కోరుతున్నారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా, అర్హత ఉన్న దరఖాస్తులను నిర్ణీత ప్రక్రియ ప్రకారం పరిష్కరించి, తిరస్కరించే దరఖాస్తులకు కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

జేసీ, ఆర్డీఓ ఉన్నతాధికారులు హసన్‌పర్తి మండల రెవెన్యూ కార్యాలయ పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించి, ఫైళ్ల నిర్వహణ, నాలా కన్వర్షన్ దరఖాస్తులు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, లాగిన్‌లో నమోదైన తొలగించిన ఫైళ్లపై సమగ్ర తనిఖీ నిర్వహించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఆరోపణలు, ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించి, తప్పులు ఉన్నట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**ఎమ్మార్వో వివరణకు స్పందించలేదని సమాచారం**

ఈ ఆరోపణలపై ఎమ్మార్వో కిరణ్ కుమార్ వివరణ తెలుసుకునేందుకు చరవాణిలో సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి స్పందన రాలేదని సమాచారం. అధికారికంగా ఆయన వివరణ అందిన పక్షంలో తదుపరి కథనంలో ప్రచురించేందుకు అవకాశం ఉంటుంది.

ప్రజల నుంచి వస్తున్న ఆరోపణల నేపథ్యంలో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు హసన్‌పర్తి మండల రెవెన్యూ కార్యాలయంపై సమగ్ర తనిఖీ నిర్వహించి, ఫైళ్ల నిర్వహణ, నాలా కన్వర్షన్లు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, లాగిన్‌లో నమోదైన మరియు తొలగించిన దరఖాస్తులపై వాస్తవాలను వెల్లడించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# థైరాయిడ్ సమస్య మహిళలకే వస్తుందా..!

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

థైరాయిడ్ సమస్య ప్రస్తుతం సర్వసాధారణంగా మారుతున్న వ్యాధి. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఇది ఎవరినైనా, ఏ వయస్సులోనైనా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా థైరాయిడ్ సమస్యను ఎక్కువగా మహిళలు ఎదుర్కొనే అవకాశం ఉంది. అవగాహన లేకపోవడం వల్ల చాలామంది తమకు థైరాయిడ్ సమస్య మొదలైంది అని మొదట్లో గుర్తించడం లేదు. దీనికి సంబంధించి ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో థైరాయిడ్ వ్యాధి ఏమిటి? దీని గురించి అపోహలు ఏమిటి? వ్యాధి గురించి నిజాలు ఏమిటి? ఈ రోజు తెలుసుకుందాం.. థైరాయిడ్ అనేది హార్మోన్ల వ్యాధి. దీనిని సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోక పోతే సమస్యలు తీవ్రంగా ఉంటాయి. నిజానికి థైరాయిడ్ అనేది మెడ ముందు ఉండే చిన్న గ్రంథి. దీని పని హార్మోన్లను విడుదల చేయడం. అయితే అవసరమైన దానికంటే ఎక్కువ లేదా తక్కువ హార్మోన్లను విడుదల చేసినప్పుడు సమస్యలు మొదలవుతాయి. అవసరమైన దానికంటే ఎక్కువ హార్మోన్లను విడుదల చేయడం వల్ల హైపర్ థైరాయిడిజం.. అవసరమైన దానికంటే తక్కువ హార్మోన్లను విడుదల చేయడం వల్ల హైపోథైరాయిడిజం ఏర్పడుతుందని థైరాయిడ్ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన ఆహారం థైరాయిడ్ సమస్య వస్తే బరువు పెరుగుతా మనే ఒక అపోహ ప్రజల్లో ఉంది. అయితే ఇది పూర్తిగా నిజం కాదు. బరువు పెరగడం అనేది సాధారణ లక్షణం.. అదే విధంగా బరువు తగ్గడం కూడా జరగవచ్చు. థైరాయిడ్ జన్యుసంబంధమైన వ్యాధి అని అను కుంటారు. అయితే థైరాయిడ్ సమస్య ఎవరికైనా, ఏ వయస్సులోనైనా సంభవి ంచవచ్చు. దీనికి కారణం చెడు జీవనశైలి కూడా కావచ్చు.థైరాయిడ్ సమస్య మహిళ ల్లో మాత్రమే వస్తుంది అని ఎక్కువ మంది అనుకుంటున్నారు. అయితే ఈ సమస్య ఎవరికైనా రావచ్చు.థైరాయిడ్ ఉంటె లక్షణా లు స్పష్టంగా కనిపిస్తాయని అనుకుంటారు. అయితే కొన్నిసార్లు థైరాయిడ్ సమస్య బయ టపడదు. అయితే ఆలోచనలో మార్పులు, చిరాకు, జుట్టు రాలడం వంటి చాలా సా ధారణ లక్షణాలు కనిపిస్తే థైరాయిడ్ నిర్ధార ణ కోసం పరీక్ష సహాయం తీసుకోవాలి. ఔషధం మాత్రమే ఈ వ్యాధిని నియంత్రిం చగలదని భావిస్తున్నారు. అయితే మందుల తో పాటు మెరుగైన జీవనశైలితో ఈ వ్యాధిని నియంత్రించవచ్చు. థైరాయిడ్ సమస్య ఉన్నవారుక్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. తగినంత నిద్ర పోవాలి. ఒత్తిడిని నియంత్రించుకోవాలి. ఆహారం: అయోడిన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. అయితే వైద్యుడిని సంప్రదించకుండా సొంతంగా ఏమీ చేయవద్దు. ఈ వ్యాధి వృద్ధులలో మాత్రమే వస్తుందని ఎక్కువమంది అనుకుంటున్నారు. అయితే మారిన జీవనశైలి కారణంగా ప్రస్తుతం అన్ని వయస్సుల వారు ఈ వ్యాధితో బాధపడుతున్నారు.